ANDHRA BHOOMI Phone: Editorial — 74066 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం ** Regd. A-369

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	నిలువు చందా రూ.	కొత్త చందా రూ.	విడివిడి చందా రూ.
సంకల్పచందా	30.60	30.00	38.00
అర్ధ సంకల్పచందా	15.30	16.00	20.00
మూడు నెలలు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

బ్యాలడుగా 99 అంగుళాల వరకు వరుసకు	అంగు 11	6.00
కంట్రాక్ట్ 100 అంగు 12 నెలలకు	"	3.00
కంపెనీ, సంస్థల, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అర్థవార్షిక నివేదికలు	"	4.00

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
'ఆంధ్రభూమి'
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

111332

సంపుటి 6 : సంచిక 77 ★ సికిందరాబాద్ 18-12-1965 శనివారం ★ 4 పేజీలు : 7 పైసలు

ధవళేశ్వరం వద్దనే బ్యారేజీ నిర్మాణానికి కేంద్రం నిర్ణయం

మిత్రా కమిటీ సిఫార్సును ఆమోదించినట్టు మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రకటన

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

గోదావరిపై ప్రస్తుత ఆనకట్టకు 150 అడుగులు ఎగువగా ధవళేశ్వరం వద్ద బ్యారేజి నిర్మించాలని మిత్రా కమిటీ చేసిన సిఫార్సును కేంద్రప్రభుత్వం ఆమోదించినదని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు వెల్లడించారు.

శ్రీశైలం నుండి నేడు ఇక్కడికి తిరిగి వచ్చిన వెంటనే పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ డాక్టర్ కె. యల్. రావు పై విషయం వెల్లడించారు.

ప్రస్తుత ఆనకట్ట ఇప్పటికే, ఆశించిన దానికంటె ఎక్కువకాలం నిలిచిందనీ సాధ్యమైనంత త్వరలో దీని స్థానే మరో ఆనకట్టను నిర్మించవలసిన అవసరం ఉన్నదనీ డాక్టర్ రావు అన్నారు. ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించడానికి ఐదు సంవత్సరాల కాలం పడుతుంది. పోలవరం వద్ద నిర్మించాలంటే ఇంతకంటె ఎక్కువ కాలమూ పడుతుంది. ఎక్కువ ధనమూ వ్యయమౌతుంది. ఎందుకంటే ఒక్కొక్కటి 20 మైళ్ళ పొడవునా, రాజమండ్రి పట్టణానికి ప్రక్కగా రెండు కాల్వలను త్రవ్వవలసి వస్తుంది అని ఆయన వివరించారు.

పాతదానిస్థానే ధవళేశ్వరంవద్ద నిర్మిస్తున్న కొత్త ఆనకట్టకు 15కోట్ల రూపాయలు ఖర్చుకాగలదనీ 50వేల ఎకరాలు తప్పిస్తే కొత్తగా పెద్దవిస్తీర్ణానికి ఇరిగేషన్ సౌకర్యాలు లభించే అవకాశం లేదనీ కేంద్రమంత్రి అన్నారు.

ఇప్పుడున్న ఆనకట్టలో మధ్య ప్రాంతం మరీ బలహీనంగా ఉన్నదనీ, బ్యారేజి నిర్మాణం ఇక్కడ ప్రారంభించవలసి ఉంటుందని ఆయనచెప్పారు.

ధవళేశ్వరం వద్ద బ్యారేజి నిర్మించినప్పటికీ, పోలవరంవద్ద మరో బ్యారేజీ నిర్మించాలాదనే దేమీలేదనీ, కృష్ణా గోదావరీ జలాలను కలపడం జరిగితే భవిష్యత్తులో ఇది కూడా నిర్మించక తప్పదనీ, డాక్టర్ రావు తెలియజేశారు.

లడక్ ప్రాంతంలో చైనా సైన్యాల కేంద్రీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (యు.ఎన్.ఐ)

చైనా, లడక్‌లో తాను ప్రస్తుతం ఆక్రమించుకున్న ప్రాంతానికి పర్వత ప్రాంతంలో పోరాడే సైనిక దళాలను తరలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సిక్కిం, నేపాల్ సరిహద్దులలో చైనా సైన్యాలు అతిక్రమణలు జరుపుతూ ఉన్న ఈ తరుణంలో లడక్ ప్రాంతంలోకి భారీఎత్తున సైన్యాలను తరలించడంవల్ల చైనా మరొకసారి దాడి జరుపడానికి సన్నాహాలు చేస్తూ ఉన్నదని భావించవలసి యుంటుందని ఈ వర్గాలవారు అన్నారు.

పాకిస్తాన్ చైనా వద్దనుండి ఆధునికమైన ఆయుధాలు సేకరించే అవకాశాలు ఉన్నాయి.

పాకిస్తాన్ ఇటీవల చైనాలో తయారైన మిగ్-19 రకం విమానాలను, పిరంగులను, ఆటోమేటిక్ ఆయుధాలను భారీమొత్తంలో దిగుమతి చేసుకున్నట్టు తెలుస్తున్నది.

చైనా నుండి పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం కొనసాగుతూనే ఉన్నది.

యుద్ధ పరికరాల ఉత్పత్తివిషయంలో చైనా వేగంగా పురోగమిస్తున్నదనీ, అణుబాంబులను ఉత్పత్తిచేసే స్థాయికి చేరుకున్నదని అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా ఇటీవల నాటో సమావేశంలో వెల్లడించిన విషయం ఈ సందర్భంలో గమనార్హం.

విల్సన్ ప్రసంగం బహిష్కరణ: ఆఫ్రికా ప్రతినిధుల చర్య

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 17 (రాయిటర్)

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడానికి గాను వేదికవద్దకు వెళ్ళగానే ఆఫ్రికాదేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు.

భారత సింగపూర్‌ల మధ్య త్వరలో దౌత్య సంబంధాల ఏర్పాటు

సింగపూర్, డిసెంబర్ 17 (రాయిటర్)

సింగపూర్ సాధ్యమైనంత త్వరలోనే భారత దేశంతో సహా పది దేశాలతో దౌత్య కార్యాలయాలు నెలకొల్పుకొంటుందని విదేశ వ్యవహారాల మంత్రి ఎస్. రాజరత్నం నేడిక్కడ చెప్పారు.

ఆస్ట్రేలియా, బర్మా, కాంబోడియా, జపాన్, న్యూజిలాండ్, థాయిలాండ్, ఐక్యఅరబ్ రిపబ్లిక్ అమెరికా, బ్రిటన్‌లలో పార్లమెంటరీ సంబంధాలు కూడా నెలకొల్పుకొంటామని ఆయన చెప్పారు

అర్హులైన సిబ్బంది లభించగానే మరికొన్ని కార్యాలయాలు నెలకొల్పడం కూడా జరుగవచ్చును.

ఆసియా పారిశ్రామిక అభివృద్ధి మండలి ఏర్పాటుకు నిర్ణయం

మణిలా, డిసెంబర్ 17 (ఎ ఎఫ్.పి)

ఆసియా ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడానికిగాను ఆసియా పారిశ్రామిక అభివృద్ధిమండలిని శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని ఆసియా దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహారాల మండలి ఏకగ్రీవంగానిర్ణయించినది

ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమావేశం జరపాలని కూడా నిర్ణయించారు.

పశ్చిమ జర్మనీ నాయకులతో అయూబ్ చర్చలు

బాన్, డిసెంబర్ 17 రాయిటర్

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నేడు పశ్చిమజర్మనీ ఛాన్సెలర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్‌ను కలుసుకొని భారత ఉపఖండంలోని పరిస్థితులను, ప్రెసిడెంట్ జాన్సన్‌తో తాను జరిపిన చర్చల వివరాలను తెలియజేశారని ఛాన్సెలర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు.

దాదాపు రెండుగంటల పాటు కొనసాగిన ఈ సంభాషణలలో ఈ ఇద్దరు నాయకులు ఇతర ప్రపంచ సమస్యలను కూడా చర్చించారు.

నిఖిల్ కశ్మీర్ సమస్యను ఛాన్సెలర్ ఎర్‌హార్డ్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు వివరించి చెప్పారని ఈ ప్రతినిధి తెలియజేశాడు.

డాక్టర్ ఎర్‌హార్డ్, డాక్టర్ లూబ్కేలతో ప్రెసిడెంట్ అయూబ్ జరిపిన స్నేహపూర్వకమైన చర్చలలో కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ విధానాన్ని వివరించారని పాకిస్తాన్ రాయబారకార్యాలయ ప్రతినిధి ఒకరు తరువాత తెలియజేశారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పాల్గొనవలసి యున్న ప్రతిభా విలేఖరుల సమావేశం కారణమేమీ తెలియజేయకుండానే రద్దుచేయడం జరిగిందని యు.ఎన్.ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

అయూబ్ వైఖరి మారిన సూచన లేదని ప్రధాని శాస్త్రి ప్రకటన

అలహాబాద్, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

మనం శాంతినే వాంఛిస్తున్నప్పటికీ, భారత-పాకిస్తాన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవలసినే అభిలాషను అయూబ్‌ఖాన్ వ్యక్తంచేయడం లేదని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ఇక్కడ అన్నారు.

ఐక్యరాజ్యసమితిలో అయూబ్ ప్రసంగాన్ని గురించిన వార్తలను చూస్తే అటువంటి సూచన కనిపించలేదు. అయూబ్‌ఖాన్ ప్రకటనలపై నేను వ్యాఖ్యానించతలచుకోలేదు. అయితే భారత పాకిస్తాన్‌లు ఇరుగుపొరుగు దేశాలవలె శాంతియుతంగా ఉండడం అవసరమనేది స్పష్టమని అయన అన్నారు.

వ్యవసాయశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కళాశాలకు శంకుస్థాపనచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు. రాజేంద్ర ప్రసాద్ పేరిట ఈ కాలేజి కి హాస్టల్ ఏర్పాటుచేశారు.

శాంతియుతంగా పొరుగుదేశం వలె వర్తించాలనుకుంటే పాకిస్తాన్ నాయకులు తమ దృక్పథాన్ని మార్చుకోవడం అవసరమని ఆయన అన్నారు.

మనం శాంతిని వాంఛిస్తున్నాము కాబట్టే తాష్కెంట్ లో అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరపడానికి అంగీకరించామని ఆయన చెప్పారు.

మన భూభాగంలోకి చైనా సేనలు చొచ్చుకురావడం, పోరాట విరమణను పాకిస్తాన్ ఉల్లంఘిస్తూ ఉండడంవల్ల యావద్భారత జాతీ క్రమశిక్షణతో వర్తించడం అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

ఒకపక్క చర్చలు జరపాలనే అభిలాషను వ్యక్తంచేస్తూనే మరొక పక్క పోరాట విరమణ ఉల్లంఘనలకు పాకిస్తాన్ పాల్పడుతున్నదని ఇక్కడికి సమీపాన జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

మరోసారి మనపై దాడికి తలపడితే తగుశాస్తిజరుగుతుందని ప్రధాని హెచ్చరించారు.

అలహాబాద్ రాక

అలహాబాద్, డిసెంబర్ 17 [పి.టి.ఐ.]

బర్మా పర్యటనకై రంగూన్ వయనమై వెళ్తున్న ప్రధానమంత్రి శ్రీలాల్ బహాదుర్ శాస్త్రి, ఢిల్లీ నుండి నేటిఉదయం ఇక్కడకు వచ్చారు.

శ్రీ శాస్త్రితో ఆయన సతీమణి శ్రీమతి లలితాశాస్త్రి కూడావచ్చారు.

విమానాశ్రయం వద్ద గవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాస్ శాస్త్రి దంపతులకు స్వాగతమిచ్చారు.

ప్రధానమంత్రితో కూడా విదేశాంగ శాఖ డిప్యూటి మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ఇరిగేషన్ డిప్యూటిమంత్రి శ్యామ్‌ధర్ మిశ్రా పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.డి. ఉపాధ్యాయ ఉన్నారు.

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అలహాబాద్‌లో రెండు రోజులు ఉంటారు. ఇక్కడి కులభాస్కర్ ఆశ్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేసారు. తర్వాత వారి నియోజకవర్గంలోని మండా గ్రామంలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. అక్కడినుండి మిర్జాపూర్ వెళ్తారు.

నేడు శ్రీ శాస్త్రి అలహాబాద్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తారు. ప్రతాప్‌గఢ్‌లో బహిరంగ సభలో పాల్గొన్న తర్వాత, డిసెంబర్ 20వ తేదీన శ్రీ శాస్త్రి ఇక్కడి నుండి మౌంచెడ్‌పూర్ వెళ్ళి అతర్వాత రంగూన్ బయలుదేరుతారు.

అంతకుముందు ఢిల్లీలో బయలుదేరకముందు పత్రికా విలేకరులతో పత్రిసంగిస్తూ ఆసియా సమస్యలనుగురించి బర్మా ప్రధానమంత్రి నెవిన్‌తో చర్చిస్తానని శ్రీ శాస్త్రి అన్నారు. తన బర్మా సందర్శన ఫలితంగా ఇండియా, బర్మా దేశాలమధ్య మరింద సన్నిహిత సంబంధాలు ఏర్పడగలవని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఆశించారు.

'జెమిని-7' నేడే భూమికి చేరిక

హోస్టన్, డిసెంబర్ 17 ఎ.ఎఫ్.పి

నిర్ణీత కార్యక్రమం ప్రకారం "జెమిని-7" రోదసీ నౌక రేపు అట్లాంటిక్ సముద్రంలో దిగుతుందని అధికారికంగా ప్రకటించారు.

అంతరిక్షంలో ఆ నౌక రెండువారాల పాటు భూప్రదక్షిణలు చేసే కార్యక్రమం రేపటితో పూర్తిఅవుతుంది.

చైనా క్షిపణిశక్తిగురించి మక్‌నమరా ప్రకటనపై న్యూఢిల్లీ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (యుఎన్ఐ)

చైనా పెద్దయెత్తున క్షిపణులను తయారు చేసుకుంటున్నట్టు నాటో రాజ్యాల మంత్రిమండలి సమావేశంలో అమెరికా రక్షణమంత్రి మక్‌నమారా చెప్పిన విషయాన్ని న్యూఢిల్లీలోని అధికారవర్గాలవారు పరిశీలిస్తున్నారు.

టిబెట్ సరిహద్దుకు 500 మైళ్ళ వ్యాసార్థంలోకల ఇండియాలోని పిట్టణంపై చైనా మరి రెండేండ్లలో చైనా తనక్షిపణులద్వారా బాంబువేయగలదని కూడా మక్‌నమారాఅన్నారు.

బ్రిటన్‌తో ఈజిప్టు దౌత్య సంబంధాలు తెగతెంపులు

కైరో, డిసెంబరు 17 రాయిటర్

ఈజిప్టు నేడు బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నది. రాయబార కార్యాలయ సిబ్బంది, సైనిక, వైమానిక సలహాదారులు స్వదేశానికి వెళ్ళిపోయి వాణిజ్య, సాంస్కృతిక సిబ్బందిమాత్రం ఇక్కడే ఉంటున్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ నిర్ణయంపై బ్రిటన్ విచారం ప్రకటించింది. కైరో చర్య రొడీషియా సమస్యపరిష్కారానికి ఆటంకం కాగలదని, స్మిత్ ప్రభుత్వానికి నిశ్చింత చేకూర్చగలదని బ్రిటన్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది.

సంబంధాలు త్రెంచుకొంటూ ఘానా, టాంజానియా గైకొన్ననిర్ణయాలపై కూడా బ్రిటన్ పైవిధంగానే వ్యాఖ్యానించింది. మరిటానియా, జాంబియా గైకొన్న నిర్ణయాలను గురించి బ్రిటన్ విదేశాంగ శాఖ అనలు ప్రస్తావనే చేయలేదు.

బ్రిటన్‌తో మరో ఆఫ్రికా దేశం తెగతెంపులు

బ్రెజ్జిల్, డిసెంబర్ 17 (ఎ.ఎఫ్.పి)

బ్రిటన్‌తో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్నట్టు కాంగో-బ్రెజ్జిల్ నేడు ప్రకటించినది.

విమానంకోల్పోయినట్టు పాకిస్తాన్ ఒప్పుకోలు

రావల్పిండి, డిసెంబర్ 17 రాయిటర్

భారత సరిహద్దులలో తన విమానాన్ని నిన్న కూల్చివేసినట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు అంగీకరించింది.

ఎరువుల ధరలు నిర్ణయించడానికి ఫ్యాక్టరీలకు స్వేచ్ఛ

సరుకు అమ్మకంపై కూడా నిర్బంధాలు ఉండరాదని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

1967మార్చి 31వ తేదీ వరకు జారీ చేసిన లైసెన్సుల క్రింద స్థాపించిన ఎరువుల ఫ్యాక్టరీలు, ఉత్పత్తి ప్రారంభించిన మొదటి ఏడు సంవత్సరాలకాలంలో స్వయంగా ధరలను నిర్ణయించుకొని, ఉత్పత్తులను పంపిణీచేసుకోవడానికి స్వేచ్ఛ నివ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

అయితే ప్రభుత్వం కోరినపక్షంలో, ఉత్పత్తిలో 30 శాతం వరకు సరుకును ఇరుపక్షాలు అంగీకరించిన ధరకు కొనుగోలుచేయడానికి వీలుగా ఒక షరతును విధించారు.

పెట్రోలియం, కెమికల్స్‌శాఖమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పై విషయాలు వెల్లడించారు.

ప్రభుత్వం గైకొన్న ఈ నిర్ణయాల ఫలితంగా, ఎరువుల ఫ్యాక్టరీలలోఉత్పాదక శక్తి కనీసం రెండేళ్ళలోగా గరిష్ఠ స్థాయిని అందుకొనడం సాధ్యంకాగలదని శ్రీ కబీర్ ఆశాభావం ప్రకటించారు.

నిర్ణీతకాలంలో ఉత్పత్తిస్థాయి గరిష్ఠ పరిమితిని అందుకొనడంలో ఫ్యాక్టరీలు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించడానికై మధ్యమధ్య పరిస్థితినిసమీక్షించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన చెప్పారు.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనలో సహకరించడానికి అంగీకరించిన సంస్థలతో సంప్రతింపులను త్వరగా పూర్తి చేయడానికి ముగ్గురు ప్రభుత్వ కార్యదర్శులతో ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల శాఖకార్యదర్శి, కెమికల్ శాఖ కార్యదర్శి వ్యవసాయశాఖ కార్యదర్శి ఈ సంఘంలో సభ్యులు. సంప్రతింపులుజరిపి నిర్ణయాలు గైకొనడానికి ఈ సంఘానికి పూర్తి అధికారాలు ఉంటాయి.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనలో సహకరించదలచిన విదేశ సంస్థకు ఈ నిర్ణయాలద్వారా తగిన విశ్వాసం ఏర్పడగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ఇండియాలో ఎరువుల పరిశ్రమ, లాభార్జనకు, విశేషంగా పెట్టుబడి పెట్టడానికి విస్తృతావకాశాలతో కూడిన రంగం. ప్రభుత్వ నూతన విధానం ద్వారా ఏర్పడిన అవకాశాన్ని దేశంలోని పెట్టుబడిదారులతోపాటు విదేశ పెట్టుబడిదారులు కూడా పూర్తిగా వినియోగించుకోగలరని తాము విశ్వసిస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు.

ఉపరాష్ట్రపతి విజయవాడ సందర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్. 17

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ ఈ నెల 28,24 తేదీలలో విజయవాడ సందర్శిస్తారు. క్రష్ణాబారేజి వద్ద 5 ఎం.జి.డి.ప్లాంట్ కుడాక్టర్ జాకిర్ హుసేన్ ప్రారంభోత్సవం చేస్తారు. విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఉపరాష్ట్రపతికి పౌర సన్మానం చేస్తారని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ స్టేడియం భవనాలకు ప్రారంభం చేస్తారు.

అమెరికా రోదసీ విజయంపై శాస్త్రి సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (యు.ఎన్.ఐ)

అమెరికా రోదసీ యాత్రికులు అంతరిక్షంలో రెండు రోదసీ నౌకలను చేరువకు తీసికొని రావటం వల్ల మహత్తర విజయం సాధించారని, ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు టెలిగ్రామ్ పంపారు.

జెమిని-6, జెమిని-7 రోదసి నౌకలు సాధించిన విజయం ఒక్క అమెరికాకే కాక మానవ ప్రపంచానికంతా చెందుతుందని శ్రీ శాస్త్రి తమ సందేశంలో అన్నారు.

దిగుమతి లైసెన్సులు అమ్ముకుంటే కఠినచర్య

కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 పిటిఐ

సరకు దిగుమతి చేసుకోవడానికి పొందిన లైసెన్సుల అమ్ముకానికి కానీ, ముందుగానే సరకు అమ్ముకానికి కానీ పాల్పడే వారిపై కఠిన చర్యలుగైకొనడం జరుగుతుందని హెచ్చరిస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నేడు ఒక పత్రికా ప్రకటన జారీ చేసింది,

అమెరికా సహాయం కొనసాగే సూచన

వాషింగ్టన్ డిసెంబరు 17 (పి టి.ఐ)

ప్రస్తుత ఆహార పరిస్థితిని చక్కదిద్దుకోవడానికి వీలుగా ఇండియాకు ఆహార ధాన్యాల సరఫరాకు ఏర్పాట్లు చేయడమే కాక, వ్యవసాయాభివృద్ధి పథకాలకు కూడా అమెరికా సహాయం అందజేస్తుందని అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు

రక్షణ సిబ్బందికోసం గృహాలు, ప్లాట్లు ప్రత్యేకింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి ఐ)

గృహ నిర్మాణ పథకాలకింద నిర్మిస్తున్న ఇళ్ళు, లేక ప్రత్యేకించిన ప్లాట్లలో 15 శాతం రక్షణ సిబ్బందికోసం ప్రత్యేకించాలని కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నేడురాష్ట్ర ప్రభుత్వాలకుసూచించారు.

నాలుగేళ్లలో శ్రీశైలం ప్రాజెక్టునిర్మాణంపూర్తి

ఇంజనీరింగ్ కృషి ఫలించడం తప్ప ఇతర సమస్యలు లేవని కె. ఎల్. రావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ఎదుర్కొనవలసివస్తున్న ఇంజనీరింగ్ సమస్యను విజయవంతంగా పరిష్కరించగలిగితే నిర్ణీతకాలానికంటే ఒకసంవత్సరం ముందుబంటే నాలుగేళ్ళలోపల నిర్మాణ పనిపూర్తిచేయడం సాధ్యపడగలదని కేంద్ర విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖలమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ అన్నారు.

ప్రాజెక్టు స్థలంనుండి వచ్చిన వెంటనే ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికొరత విద్యుచ్ఛక్తి తలసరి వినియోగంరీత్యా నిర్మాణం సత్వరంగా పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రావు అన్నారు.

ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు శ్రీ జి. ఎ నరసింహారావు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఏ రహీమ్ వెంటరాగా డాక్టర్ రావు శ్రీశైలం ప్రాజెక్టు స్థలానికి వెళ్ళి చూసివచ్చారు

వచ్చే జనవరి వెలాఖరువరకు కాఫర్ డాం నిర్మాణం పూర్తికాగలదని ఆ తరువాత ఆనకట్ట పునాదుల త్రవ్వకం ప్రారంభంకాగలదని ఆయన తెలిపారు.

నీటిని వేడుచేయడానికి రెండుకట్టలు నిర్మిస్తున్నారు. ఎగువప్రాంతంలో నీటిని రెండవకట్టకిందే నదిలోకిమళ్ళించడానికి కాలువకూడా నిర్మిస్తున్నారు. రెండు కట్టలమధ్యనున్న నీటిని పంపులుపెట్టి తోడేస్తారు ఈ ప్రక్రియ పూర్తిఅయిన తరువాత మామూలుపద్ధతిలో కట్టవలసిన ఆనకట్ట నాలుగేళ్ళలో పూర్తియిపోతుంది-అని ప్రాజెక్టు నిర్మాణ పద్ధతిని వివరించారు.

ఆనకట్ట పని నాగార్జునసాగర్ డాం పనిలో సాగినికి తక్కువే ఉంటుంది కాబట్టి అంతగా సమస్యలేమీ ఉండవు. త్రవ్వకంకోసం కావలసిన యంత్రాలు ఇతర ప్రాజెక్టులనుండి రాష్ట్ర ప్రభుత్వం సులభంగా సమకూర్చ వచ్చు అని కూడా డాక్టర్ రావు అన్నారు.

శ్రీశైలం కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు పూర్తిచేయడం ద్వారా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ప్రసార సౌకర్యాలను కూడా తగ్గించడానికి వీలేర్పడగలదు. దేశం మొత్తంమీద ఈ ప్రసార సౌకర్యం 24 శాతం మేరకు ఉంటుంది అని ఆయన అన్నారు.

ఉత్పత్తివ్యయాన్ని తగ్గించడంలో కూడా ఈ ప్రాజెక్టు చాలావరకు తోడ్పడగలదు. తత్ఫలితంగా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ప్రస్తుతరేట్లను తగ్గించడానికి కూడా మార్గమేర్పడగలదు. ప్రాజెక్టు మధ్యప్రాంతంలో ఉండడంవల్ల రాష్ట్రంలోని మధ్యప్రాంతాలకు ఉత్తర దక్షిణప్రాంతాలకు అధిక ప్రయోజనకరంగా ఉండగలదు అని డాక్టర్ రావు అన్నారు.

పాక్ ఆరోపణ ఖండన

ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 17 (రాయిటర్)

ఇండియాలోని డిప్యూటి హైకమీషన్ సిబ్బందిని అవమానించడం జరిగినదనే పాకిస్తాన్ ఆరోపణను ఖండిస్తూ భద్రతా మండలికి సమితిలోని మన ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి లేఖ వ్రాశారు.

దక్షిణ రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి గ్రిడ్

నాల్గవ ప్రణాళికలో ఏర్పడవచ్చని మంత్రి ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 17

దక్షిణ రాష్ట్రాల విద్యుచ్ఛక్తిగ్రిడ్‌ను నాలుగవ ప్రణాళికాకాలంలోనే ఏర్పాటు చేయగలరని కేంద్ర విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ ఆశాభావం ప్రకటించారు.

సింగారంపల్లి, శ్రీశైలం మధ్య, హుజ్జీ-మునిరాబాద్ మధ్య ట్రాన్స్‌మిషన్ లైనుల నిర్మాణం పూర్తికానందువల్లనే దక్షిణ రాష్ట్రాల గ్రిడ్ నిర్మాణం నిలచిపోయినదని మంత్రి డాక్టర్ రావు చెప్పారు. ఈ ట్రాన్స్‌మిషన్ లైనులకు నిర్మాణం నాలుగవ ప్రణాళిక మొదటి ఒకటి రెండు సంవత్సరాలలోను పూర్తి చేసిన పక్షంలో గ్రిడ్ ఏర్పాటు చేయవచ్చునని డాక్టర్ రావు అన్నారు.

ఐదవ ప్రణాళికా కాలంలో దేశంలోని అన్ని ప్రాంతాలను ఒకే గ్రిడ్‌తో కలపడంజరుగుతుందని ఆయన అన్నారు.

భారత్, సింగపూర్ దేశాలమధ్య పరస్పర సహకారం

మన పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుని సూచన

సింగపూర్, డిసెంబర్ 17 పిటిఐ

"కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. అది అలాగే ఉంటుంది." అని ఆరుగురు సభ్యులతో కూడిన భారత పార్లమెంటరీ, సుహృద్భావ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ డి. పి. కర్మార్కర్ నేడిక్కడ చెప్పారు. "ప్లెబిసైట్ గాని మరో రకమైన స్వయం నిర్ణయం గాని జరుగాలనే ప్రసక్తే రావడానికి వీలులేదు. ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ వాదానికి ఈనాటి పరిస్థితులలో ఏ మాత్రం అస్కారంలేదు అని అయన పత్రికా విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు చైనా రాజ్య విస్తరణ కాంక్ష వల్లనే ఈనాడు ఆగ్నేయాసియా ప్రాంతంలో అనేకమైన అనర్థాలు కలుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో మలేసియాకు వ్యతిరేకంగా ఇండొనీషియా కొనసాగిస్తున్న దుశ్చర్యలను ఆయన ఉదహరించారు.

సింగపూర్, మలేసియాలలో వివిధ జాతులమధ్యగల ఉత్తమ సామరస్య సంబంధాలను గురించి, ఆ దేశాలలో ఆర్థికాభివృద్ధికోసం రూపొందుతున్న ఉత్తమ ప్రణాళికలనుగురించి ఆయన మాట్లాడారు. సింగపూర్‌లో గృహవసతి కల్పన కృషిలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన ప్రశంసించారు. సింగపూర్ పారిశ్రామిక అభివృద్ధికి సహకరించడానికి భారతదేశం సాంకేతిక ప్రవీణులను పంపవచ్చునని. భారత ప్రభుత్వ గృహ నిర్మాణ కార్యక్రమాల విషయంలో సింగపూర్ నిపుణుల సలహాలు అందవచ్చునని ఆయన సూచించారు.

భారతదేశానికి ఈ రెండు దేశాలకూ మధ్య వ్యాపారం అభివృద్ధి పొందడానికి మంచి అవకాశాలున్నాయని శ్రీ కర్మార్కర్ వివరించారు.

ఈ ప్రతినిధివర్గం నేటి రాత్రి విమానంలో భారత దేశానికి తిరిగి రానున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో తుపాను ఫలితంగా 15 వేల మంది మృతి

వేలాదిగృహాలు,కమ్యూనికేషన్ సౌకర్యాలుధ్వంసం

కరాచీ, డిసెంబర్ 17 (రాయిటర్)

తూర్పు పాకిస్తాన్‌లో గత బుధవారంనాడు సంభవించినతుపానుతీవ్రతత్వంలో చిటగాంగ్ ప్రాంతంలో 71 మంది మాత్రమే మరణించారని అధికారికంగా ప్రకటించినప్పటికీ, ఢాకా నుండి వచ్చిన అనధికార వార్తల ప్రకారం 80మైళ్ళ పొడవు కొస్తాతీరంలో కనీసం పదినుండి 15 వేల మంది చాకా మరణించి ఉంటారని తెలుస్తున్నది.

ఇంతకు పూర్వంరం వచ్చిన అనధికార వార్తలలో కనీసం 25 వేల మంది మరణించి ఉంటారని పేర్కొన్నారు.

ఐతే ఢాకా నుండి వచ్చిన కడపటి వార్తలలో మరణించినవారి సంఖ్య 15 వేలు మించదని పేర్కొంటున్నారు

చిటగాంగ్ లో మరణించినవారి సంఖ్య 71 మాత్రమేనని చిటగా

పంచాంగం

శనివారం, డిసెంబర్ 18

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామసంవత్సర మార్గశిర కృష్ణ ఏకాదశి రాత్రి 1-08ని॥ల వరకు, తదుపరి ద్వాదశి చిత్త ఉదయం గం 10-01 ని॥ల వరకు తర్వాత స్వాతి, వర్జ్యం మధ్యాహ్నం గం 3-31 ని॥ల నుండి గం 5-05 ని॥ల వరకు,

దినమంతయూ సర్వసాధారణముగా శుభము ఉదయము శ్రీకారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, స్పెక్యులేషన్‌కూ శుభము.

మధ్యాహ్నం సాయం సమయములు బహిరంగ సభలకూ, వ్యాపారపు ఒప్పందములకూ, శుభకార్యములకూ, శ్రీకారంగ సంబంధ విషయములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, ప్రయాణములకూ శుభము.

వ్యాపార రంగం :- వెండిబంగారములు, నూనెలు, నూనెగింజలు, స్టాకులు షేర్లధర హెచ్చును. ప్రత్తి, జనపనార యధాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

శనివారం, 18 డిసెంబర్ 65

అదుపు తప్పుతున్న రాష్ట్ర స్థితిగతులు

అవసరపు భూమిశిస్తు చట్టాన్ని తోసిపుచ్చుతూ హైకోర్టు యిచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అపీలును పురస్కరించుకుని, హైకోర్టు తీర్పుపై సుప్రీమ్‌కోర్టు "స్టే" జారీ చేసింది. అపీలు పై తీర్పు చెప్పేలోగా కొన్ని పద్ధతులకు లోబడి ఆ శిస్తు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీమ్‌కోర్టు అనుమతినిచ్చింది.

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన యూనివర్శిటీల చట్టాల సవరణబిల్లు గవర్నరు సంతకానికి పంపబడింది. ఆ విమ్మట రాష్ట్రపతి సంతకం కావలసి ఉంది ఆ బిల్లులపై వలుమూలల నుండి తీవ్రమైన విమర్శలు రావడం అందరికి విదితమే. ప్రతిమటన ఎంత తీవ్రంగా ఉన్నదో, ముఖ్య మంత్రి పట్టుదల అంతకంటె ఎక్కువగా ఉన్నది. పరిణామం ఆ ఘట్టం దగ్గరకు వచ్చి ఆగింది ముందేమి జరుగుతుందో వేచి చూడవలసి ఉంది.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత కొంచెం ఉగ్రరూపం దాల్చిందనే చెప్పాలి జనవరి 1 వ తేదీ నుండి జంటనగరాలలో చట్ట బద్ధమైన రేషనింగు అమలులోకి వస్తున్నది అటు తర్వాత క్రమంగా రాష్ట్రం లోని పట్టణాలకు విస్తరింప చేస్తారు.

వర్షాభావం వల్ల పంటలు దెబ్బతిన్నాయి ఈ రుతువులో సాధారణంగా 46 లక్షల టన్నులుపండవలసిన వియ్యం ఉత్పత్తి యీసారి 21 లక్షల టన్నులు మించదని అంచనా వేస్తున్నట్లు ఆహార మంత్రి శ్రీ పి. సి సుబ్బారెడ్డి వెల్లడించారు. పదిహేను లక్షల టన్నుల కొరత ఎలా తీరుతుంది? ఉన్నదాంట్లోనే కొంత సరుకు మైసూరుకూ, కేరళకూ సరఫరా చెయ్యాలి.

తక్కిన ఆహార పదార్థాల సరఫరాకూడా తగ్గిపోయింది. పప్పుదినుసులకు కటకటగా ఉంది. వంట నూనెలు లభ్యం కావడం లేదు. లభ్యమైన సరుకు ధరలు మాత్రం దురాశరంగా పెరిగిపోయాయి. మైదాపిండి, బొంబాయి రవ్వ ముదలైనవి అంతఃపురకాంతలవలె ఎక్కడ దాకున్నారో ఎవరికీ తెలియదు ప్రభుత్వం ఏవేవో ప్రకటనలు చేస్తుంది. సక్రమంగా సరఫరాకు పర్యాట్లు జరిగాయంటుంది. ప్రజాబాహుళ్యానికి సంబంధించినంతవరకూ ఆ ప్రకటనలు నిరుపయోగం. సరుకు లభించదు.

బహిరంగంగా మార్కెటులో లభ్యంకాని యీ పదార్థాలన్నీ బ్లాక్‌మార్కెటులో నిరాఘాటంగా, సమృద్ధిగా లభ్యమవుతున్న విషయం అందరికీ తెలుసు. ఎక్కువ ఖరీదు చెల్లించగలిగే అదృష్టవంతులకు వస్తువులు లభ్యం కావనే ప్రశ్న లేదు. నిజంగా కొరత ఉంటే, బ్లాక్‌మార్కెట్‌లో అంత సమృద్ధిగా సరకు ఎలా లభిస్తున్నది? అసలు ఎక్కడ నుండి వస్తున్నది? ప్రభుత్వానికే తెలిసినట్లు లేదు. ఉండుండి ఒకరో యిద్దరో పర్తకులను బ్లాక్‌మార్కెట్ చేస్తూంటే పట్టుకున్నట్లు వార్తలు వెలువడుతాయి.

– మొత్తంమీద పరిస్థితి అదుపు తప్పింది. ప్రభుత్వపు రూల్సుతో నిమిత్తం లేకండా దాని దారిన అది నడుస్తున్నది. వ్యవహారం దిగజారుతున్న కొద్దీ ప్రభుత్వపు ఆర్డర్లు ఎక్కువవుతున్నాయి. అవి ఎంతవరకూ అమలు జరుగుతున్నాయనేది పట్టించుకోకండా ప్రభుత్వం రూల్సుపైరూల్సు ప్రకటిస్తూ పోతున్నది. ఫలితం చూడబోతే అంతాఅయోమయం. దృశ్యం బాగులేదు. గృహస్థుకు ఏమీ లభ్యం కావు. హోటళ్లకు మాత్రం సరుకుల కొరత ఉన్నట్లు కనబడదు. అన్నీ లభిస్తున్నాయి. అంతే కాదు: యింత కొరత సమయంలోనూ కొత్తహోటళ్ళు వెలుస్తున్నాయి. వాటికి ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. సరుకు సరఫరా అవుతున్నది.

ఇదంతావిచిత్రంగా లేదా? లేమి, సమృద్ధి, రెండూ ఏకకాలమందేగోచరిస్తున్నాయి.

చిన్న విషయం నుండి పెద్ద విషయం వరకూ అన్నీ అంతే; విద్యుచ్ఛక్తికి కొరత అన్నారు. కాబట్టి కోత అన్నారు. ఐనాసరే పెళ్ళిళ్ళకు, విందువినోదాలకు విలాస దీపాలంకరణ యథేచ్ఛగా కొనసాగుతూనేఉంది. ఒక వంక సోమవారం ఉపవాసవ్రతాలు, మరొక వంక కొత్త హోటళ్ళు, విందు వినోదాలు. డబ్బు కొరత ఉన్నవారే అన్ని కొరతలూ అనుభవించవలసి వస్తున్నది. పుష్కలంగా డబ్బున్న వారికి అన్నీ పుష్కలంగా లభిస్తాయి.

నేటి సాంఘిక విలువలు, రాజకీయ విలువలు చాలా గందరగోళంగా ఉన్నాయి. సమాజ జీవితం కెలక బారిన కొలనువలె ఉన్నది.

రాష్ట్ర పాలకవర్గానికి యివన్నీ తెలుసు. ప్రజల అసంతృప్తి నిర్హేతుకమైనదికాదని తెలుసు. నడుంబిగించి రంగంలోకిదిగి పరిస్థితిని అదుపులో పెట్టడానికి గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో ప్రజలకు అర్థం కాదు.

దైనందిన జీవనం యిన్ని విధాల నొప్పి కలిగిస్తూంటే. విశాఖపట్టణానికి ఉక్కు కర్మాగారం వస్తుందో రాదోనని ఉద్వేగం తెచ్చుకుంటున్నాము. వస్తుందంటే, పోనీ అదైనా ఎప్పటి సంతృప్తి. ప్రధాని శాస్త్రి ఎటూ తేల్చకండా ద్వ్యర్థ కావ్యం వంటి భాషలో మాటాడారు. కేంద్రం అంగీకరించాక కర్మాగార నిర్మాణానికి ఆంగ్లో - అమెరికన్ సహాయం లభిస్తుందా లేదా అనేది వేరేవిషయం. లభించకపోతే కథే లేదు. కనీసం కేంద్రంతనవంతుకర్తవ్యాన్ని నెరవేర్చి మన రాష్ట్రానికి ఎందుకున్యాయంచేకూర్చరు? ఆంధ్ర రాష్ట్రపు అవసరాలంటే సర్వదా ఎందుకు చిన్న చూపు చూసి అలక్ష్యం చేస్తుంది?

గడచిన ఆరుమాసాల్లోనూ మన రాష్ట్రంలో సమస్యలు ఎక్కువైనాయి. ఏ ఒక్కటీ పరిష్కారం కాకపోగా కొత్తవి వచ్చిపడుతున్నాయి. రాష్ట్ర పాలకవర్గం తమ కృషిని సింహావలోకనం చేసుకోవలసి ఉంది. సాధించినది తక్కువ; వైఫల్యాలు ఎక్కువ. ఆ విషయాన్ని ప్రస్తావించిన వారిని కువిమర్శికులుగా ముద్రవేసి ఆగ్రహం తెచ్చుకుంటే తమ అధికారాన్ని వినియోగించి నట్లవుతుంది గాని సమస్యలు మాత్రం హరించిపోవు. – సహృదయతతో వెలువరించేవిమర్శలను కూడా సహించలేక పోవడం ప్రజాస్వామం కాదు; పరిపాలనాదక్షత అంతకంటె కాదు. నిరంకుశ రాజరికంలో ఉన్నపాటి పరిగణన కూడా మేధావి వర్గాలకు కాంగ్రెస్ ప్రజాస్వామ్యంలో లేకపోవడం యీ దేశపు దురదృష్టం.

ఈ ప్రపంచంలో ఎవరూ సర్వజ్ఞులు కారు. కానేరరు. బంగారపు పళ్ళెంకి కూడా గోడ చేరుపు ఉండాలని నానుడ. ఆహారహామూ పొగడ్తరాయుళ్ళ మధ్య కూర్చుని, వాళ్ళు చెప్పే మధురవాక్కులకు లొంగిపోయి తమ ప్రతి చర్యా సర్వోత్కృష్టంగా ఉందని విశ్వసించడం పరిపాలనా దక్షుల పద్ధతి కాదు. గాంధీజీ అంతటి మహనీయుడుకూడా తాను పొరపాటు చేసినట్లు కొన్ని ఘట్టాలలో బేషరతుగా అంగీకరించారు. తక్కిన వారి సంగతేమిటి?

రాష్ట్రాన్ని నేడు ఎన్నో సమస్యలు పీడిస్తున్నాయి. ఎందులోనూ ముందుకు సాగలేక పోతున్నామనేది ప్రత్యక్షంగా కనబడుతున్నది. ప్రజాబాహుళ్యం బాధ పడుతున్నది. జనరల్ ఎన్నికలు దగ్గిరపడుతున్న యీ సమయంలోనైనా రాష్ట్ర పాలకవర్గం తమప్రలోభాలను విడిచిపెట్టి, కొత్త స్ఫూర్తిని తెచ్చుకుని కృషి చేయడం అవసరం. పిడుక్కీ బియ్యానికీ మెజారిటీబలం అనే అస్త్రాన్ని ప్రయోగించడం తగదు. ఆ అస్త్రం సమస్యల్ని పరిష్కరించదు; ప్రజల అసంతృప్తిని తొలగించదు. సహృదయతతో వెలువరించే ప్రతి విమర్శనూ తృణీకరించడం అంతకన్నా తగదు. మేధావి వర్గాలను అంతరంగంలోకి తీసుకుని వారి అభిప్రాయాలకు కూడా విలువనివ్వడం ఉపయుక్తంగా ఉంటుంది. నేటి దిగజారుడుస్థితిని అరికట్టడానికి తక్షణ కృషి అవసరం. ఇప్పటికే కాలాతీతమైంది.

కర్నూల్ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్

కర్నూలు, డిసెంబరు, 17 (పి.టి.ఐ.)

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ డి. విశ్వనాథ రెడ్డిని, అవినీతి ఆరోపణల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం సస్పెండు చేసింది. మునిసిపల్ ఇంజనీర్ శ్రీ కె.ఎస్.వి. రావు పట్నాయక్ తాత్కాలికంగా స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైనారు.

కంట్రోలు తొలగింపు తర్వాత సిమెంట్ ధర 80 పైసలు హెచ్చింపు

వినియోగదారులందరికీ సక్రమంగా పంపిణీ జరిగేటట్టు చూడగలమని శ్రీ సోమానీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 17 (యుఎన్ఐ)

వచ్చే సంవత్సరాంతంలోగా దేశంలో సిమెంట్ ఉత్పత్తి నూటికి 25 వంతులు పెరగగలదని సిమెంట్ ఉత్పత్తిదారుల సంఘంఅధ్యక్షుడు శ్రీ జి. డి. సోమానీ నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

జనవరి 1వ తేదీనుండి సిమెంట్‌పై కంట్రోలు తొలగుతుందనీ, అప్పటినుండి వినియోగదారులు సంచికి 80 పైసల వంతున అదనంగా చెల్లించవలసి వస్తుందనీ శ్రీ సోమానీతెలియజేసారు. ధరను పెంచడంవల్ల వచ్చే అదనపు ఆదాయాన్ని పరిశ్రమను అభివృద్ధి పరచడానికి వినియోగించనున్నట్టు ఆయన చెప్పారు. ప్రస్తుతం దేశంలో హేటాకోటి టన్నుల సిమెంట్ ఉత్పత్తి జరుగుతున్నది. దీనిని రెట్టింపు చేయడానికి గాను వచ్చే ఐదు సంవత్సరాలలోనూ 150 కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్టు ఆయన వివరించారు.

పరిశ్రమ విస్తరణకు ఉద్దేశించిన వివిధ పథకాలను ఇదివరకే ప్రభుత్వానికి సమర్పించినట్టు శ్రీ సోమానీ వెల్లడించారు.

ప్రభుత్వ అవసరాలకు చాలినంత సరకును సరఫరా చేసిన తర్వాత మిగతా నిల్వను వినియోగదారులందరికీ న్యాయంగా పంపిణీ జరిగేటట్టు చూడగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఏ స్టాక్షిస్టువద్దా అక్రమ పద్ధతులకు పాల్పడితే అట్టి వ్యక్తిని సిమెంట్ వ్యాపారం నుండి తొలగించగలమని శ్రీ సోమానీ అన్నారు.

అధిక ధరలపట్ల ప్రభుత్వ వైఖరిపై కార్మికుల నిరసన

హైదరాబాద్, డిసెంబరు 17 (ఎ. ఎన్. ఎస్)

అధిక ధరలు, ఆహార ధాన్యాల కొరత సమస్యలపై ప్రభుత్వ అలక్ష్యాన్ని నిరసిస్తూ నిన్న సాయంత్రం ముసీరాబాద్ – చారుమినారు చౌరస్తా వద్ద, దాదాపు 6000 మంది కార్మికులు ప్రజలు, సభ జరిపారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

కార్మికులకు 18 బోనస్సుల చొప్పున, ఇతర ప్రజలకు 12 బోనస్సుల చొప్పున ఆహార ధాన్యాలు రేషన్‌ద్వారా సరఫరా చేయాలని సభ సూచించింది. నగరంలో కొన్ని ఫ్యాక్టరీల మూసివేత, కార్మికుల రిట్రెంచ్‌మెంటు, వలస అనేక మందికి తిరని కష్టనష్టాలు కలుగుతున్నాయి. ప్రజల జీవనవ్యయ ప్రయాసలమీద ప్రభుత్వం తగినశ్రద్ధతీసికోకుండా ఉంటోందని సభలో ఆరోపించారు. ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన వస్తువులన్నీ సరస ధరలకు ప్రజలకు అందేట్లు చేయాలని సూచించారు.

సభకు శ్రీ మిరాజ్‌ఖాన్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎం. రహిముద్దీన్, ఎం. ఎ. రజాక్ ప్రసంగించారు.

ఆహార ధాన్యాలపై శ్రీ సుబ్రహ్మణ్యం అమెరికా సందర్శన

బొంబాయి డిసెంబర్ 17 (పిటిఐ)

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడి నుండి విమానంలో లండన్ బయలుదేరి వెళ్లారు అక్కడి నుండి వారు అమెరికా వెళ్తారు.

అమెరికాలో భారతదేశానికి కావలసిన ఆహార సరఫరాల గురించి అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారు.

భారత రేవు పట్టణాలు అమెరికా నుండి దిగుమతి అయ్యే ఆహార ధాన్యాలను ఎంతమేరవరకు స్వీకరించగలవో, వాటిని సంపిడి ఎలా చేయాలో కూడా చర్చిస్తారు.

ఆహార ధాన్యాలపై రవేశాలమీద ఆధారపడకుండా ఉండేందుకు భారత దేశంలో వ్యవసాయాభివృద్ధికి కావలసిన సదుపాయాలను సమీచించడాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం, అమెరికా వ్యవసాయశాఖ కార్యదర్శితో సమాలోచనలు జరుపుతారు.

విమానాశ్రయంవద్ద విలేకరులతో మాట్లాడుతూ, 4వ ప్రణాళిక కాలంలో భారత దేశం ఆహారధాన్యాలవిషయంలో స్వయం సమృద్ధిత్వం సాధించగలదని. శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం 5 రోజులపాటు, అమెరికాలో జరిపే సంప్రదింపులు, భారతదేశానికి ఇప్పుడు, ముందు, ఆహార, వ్యవసాయరంగాల్లో, అమెరికా ఎంతవరకు సహాయం చేయగలదో నిర్ధారణ చేస్తాయి.

దీర్ఘకాల సహాయ విషయం మాత్రం శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి – జాన్సన్ సమావేశ ఫలితాల మీద ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది.

మొక్కల మానసికస్థితిపై వాతావరణప్రభావం

మాస్కో, డిసెంబర్ 17(టాస్)

వాతావరణ పరిస్థితిని బట్టి యెవరిమానసిక పరిస్థితి అయినా మారుతూ వుంటుందని అంటారు. మొక్కల విషయంకూడా యిది సరిగా వర్తిస్తుంది. వాతావరణానికీ, సెలకూ మధ్య నిరంతరం ఉత్పన్నమవుతూవుండే విద్యుచ్ఛక్తిని బట్టి మొక్కల "మానసిన స్థితి" మారుతూ వుంటుంది. ఈ మార్పుల ప్రభావం మొక్కల నిర్మాణ విధులపైనా, వేరులగుండా పోషక పదార్థాలు పీల్చుకోవడంపైన బాగా వుంటుంది. వాతావరణ పరిస్థితులు బాగుండకపోతే మొక్కలు పోషక పదార్థాలను అంత యెక్కువగా పీల్చుకోవు. ఈ విషయాన్ని టి. చుకుషెల్లి, ఎల్. జపార్జీజీ అనే జార్జియన్ పరిశోధకులు కనిపెట్టారు.

నెరవేరని కోర్కె

అహ్మదాబాద్, డిసెంబర్ 17 పి.టి.ఐ

"నాస్వగృహాన్ని ఒక సారి చూడాలనే కోరిక ఈ దేరనే లేదు" అని కేంద్ర హోంమంత్రి నందా నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

లాహోర్ రంగాన్ని సందర్శించినప్పుడు అదే ప్రాంతంలో ఉన్న తన ఇంటిని ఒకసారి చూడాలని నేను ప్రయత్నించానని. కాని నేను ఆ ప్రాంతాన్ని సమీపిస్తూ ఉండగా పాకిస్తాన్ సైనికులు తీవ్రంగా కాల్పులు సాగించారనీ, పాకిస్తానీల కాల్పుల దృష్ట్యా భారత సైనికాధికారులు తనను ముందుకు పోనివ్వ లేదని చివరకు నేను తన ఇంటిని చూడలేక పోయానని చెప్పి శ్రీ నందా తన బాధను వ్యక్తపరచారు.

నిన్న ఇక్కడ పౌర రక్షణ దళాల ప్రదర్శన సందర్భంలో ఏర్పాటయిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ నందా పైవిషయం వెల్లడించారు.

శ్రీ నందా స్వస్థలం పంజాబ్‌లోనే ఉన్నది. అయితే కొంతకాలం క్రితం ఆయన గుజరాత్‌కు వలసవచ్చారు.

నందికొట్కూరులో ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

నందికొట్కూరు, డిసెంబర్ 17

ఈ నెల 7వ తేదీ సాయంత్రము ఇక్కడ శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన గాంధీ స్మారక బహుళార్థసాధక ఉన్నత పాఠశాల 19వ వార్షికోత్సవము జిల్లా పరిషత్తు ఉన్నత బాలికల పాఠశాల 4వ వార్షికోత్సవము రెండూ ఏకంగా జరుపబడెను.

బహుళార్థసాధక ఉన్నత పాఠశాల హెడ్మాస్టరు శ్రీ వి. వి. రామమూర్తి నివేదికను చదివారు. స్కూలు 1946లో 167 విద్యార్థులతో ప్రారంభమై నేటికి 690 విద్యార్థులు నిలియున్నదనియు శ్రీ జవ్వాజినుంకన్న గౌడు దానమిచ్చిన 7 ఎకరాలలో విశాలమైన పాఠశాల గదులు, హాస్టలు గదులు సైన్సు ట్రాన్సరేటరీ లాబరేటరీ షెడ్డు, ఇంజనీరింగు వర్కుషాపు ఉన్నవనియు వ్యవసాయానికి 14 ఎకరాలభూమి ఒక పంపు సెట్టు ఉన్నదనిరి, గత రక్షణకు బాలబాలికలు ఉపాధ్యాయులుచేరి 811 రూపాయలు విరాళం ఇచ్చారని ఈ నివేదికలో తెలియజేశారు.

బాలికల పాఠశాల హెడ్‌మిస్ట్రెస్ సి. విమల తమ నివేదికలో బాలికలకు ప్రత్యేక భవనములు లేవనియు సంగీతము టీచరు. డ్రిల్లు టీచరు లేరనియు ఉర్దూ స్కూలువారే తమ స్కూలుకు చేర్పుచున్నారనియు వారి భవనములలో స్కూలున్నదనిరి. ఈ స్కూలు నందు బాలికలకు ఎస్. సి. గర్ల్స్ రైడులు ఉన్నవని తెలియ జేశారు.

తర్వాత జిల్లా పరిషత్తు డిప్యూటీ సెక్రెటరిని శ్రీ పి. రామచంద్ర పిళ్లై ప్రసంగించారు.

కర్నూలు జిల్లా పరిషత్తు వైస్‌ఛైర్మన్ శ్రీ బి. యస్. రామకృష్ణారెడ్డి కూడా ప్రసంగించారు.

ఉదయం పళ్లె శేషగిరి రావు ఇండాను ఎగుర వేసిరి. బాల బాలికలకు మిఠాయి పండ్లు బిస్కత్తులు పంచిరి వీర పాండ్యకట్ట బొమ్మనపకపాత్రాభినయం "నేటి విద్యార్థి" నాటిక బాలికల బుర్రకథ. నృత్యములు మొదలగు వినోద కార్యక్రమాలు జరుపబడెను.

రాజాం-భీమవరం హత్య కేసు: 15 ముద్దాయిలకు బెయిల్ నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17

విశాఖపట్టణం జిల్లా రాజాం-భీమవరం హత్య కేసులోని 15 మంది ముద్దాయిలకు నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ శ్రీ సర్‌ఫుద్దీన్ అహమద్ బెయిల్ ఇవ్వటానికి నిరాకరించారు.

ఈ సంవత్సరం జూలై 20వ తేదీన ముద్దాయిలందరూ మపాకులతో దొమ్మి జరిపి రాజాం-భీమవరం వద్ద 8 మందిని తుపాకులతో కాల్చి చంపి వేసారని కేసు పెట్టబడింది. ఇదిగాక ఆ సందర్భంలో మరో 9 మందికి గాయాలు కలుగజేసారు. హత్య గావింపబడిన 8 మంది 70 ఏళ్ళ ముదుసలి నుండిరు. 2000 లు ముదాయిలు అపహరించారు.

ముద్దాయిలమీద విశాఖపట్టణం సెకండ్ క్లాస్ జూడిషియల్ మేజస్ట్రీట్ కోర్టులో పి. ఆర్. సి. కేసు విచారణ జరుగుతోంది ఇంతవరకు 15 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించారు.

తాష్కెంట్ సమావేశంలో నిర్యుద్ధపుప్పందానికి రష్యా ప్రయత్నించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

రష్యాలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ వచ్చేవారం ఇక్కడి నుండి మాస్కోకు బయలుదేరి వెళ్లేలోగా, తాష్కెంట్ సమావేశంలో చర్చనీయాంశముల గురించి భారత ప్రభుత్వ వైఖరిని గ్రహించి, మాస్కోలోని సోవియట్ అధికారులకు తెలియజేస్తారు.

అన్నిటికంటె ముఖ్యంగా తాష్కెంట్ సమావేశంలో భారత-పాకిస్తాన్ నాయకులు నిర్యుద్ధ ఒప్పందాన్ని అంగీకరించేట్లు చేయాలని రష్యా నాయకులు తాపత్రయపడుతున్నట్లు తెలుస్తోంది.

కాశ్మీర్ విషయంగాని, యుద్ధ విరమణ రేఖ గురించి గాని, సైనికోపసంహరణల గురించిగాని తాష్కెంట్‌లో చర్చలు జరుగకూడదని సోవియట్ నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

సాధారణంగా, భారత - పాకిస్తాన్ దేశాల మధ్యగల వివాదాలను చర్చించి, నిర్యుద్ధ ఒప్పందాలే ఉభయదేశాలు అంగీకరిస్తే, అతర్వాత వివరాలు గురించి సంప్రదించి సంభాషణలు జరుపుకోవచ్చని సోవియట్ నాయకులు సూచిస్తున్నారు.

ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతూ అయూబ్‌ఖాన్ విరించిన సరతులు సోవియట్ వర్గాలకు ఆశ్చర్యం కలుగజేసాయి. తాష్కెంట్ సమావేశానికి ముందుగానే, అయూబ్ కొన్ని సరతులమీదనే ఉభయదేశాలమధ్య శాంతి ఏర్పడగలదని ప్రకటించటం సోవియట్ నాయకులు గర్హిస్తున్నారు.

చంద్రమండలంపై మూడు అడుగుల మందాన ఇసుక

సునీవాల్, కాలిఫోర్నియా, డిసెంబర్ 17 (ఎ.పి)

చంద్రమండల ఉపరితల భాగం మెత్తటి ఇసుకవంటి పదార్థంతో నిండి ఉన్నదని "నాసా" శాస్త్రజ్ఞులు డోనాల్డ్ ఇ-గాల్డ్, విలియమ్ ఎల్ ఫ్రెడ్ విశ్వసిస్తున్నారు.

ఇసుకవలె ఉండే పదార్థం పొర మూడు అడుగుల మందమైనా ఉండ ఉంటుందని వారి అభిప్రాయ.

"అపోలో" అనే రోదసీ నౌకలో అమెరికన్ వ్యోమ గాములు చంద్రమండలంపై దిగినప్పుడు ఇబ్బందిపడవలసిన పరిస్థితి ఉండదని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

అనేక సంవత్సరాలనుండి చేస్తున్న పరిశోధనలను, "రేంజర్" పంపిన చంద్రమండల ఉపరితల స్వరూపం ఫోటోలను అధారంచేసుకుని శాస్త్రజ్ఞులుపై అభిప్రాయాలకు రావడం జరిగింది.

పేనవాణి

నిమ్న జాతులవారికి వ్యవసాయ రుణాలు

అయ్యా!

నిమ్న జాతులకు కేటాయించిన భూమిని నాకు ప్రభుత్వం 1344వ ఫసలీలో పట్టా యిచ్చినది. మా భూములు కూడా పెన్నానది ప్రాజెక్టు క్రింద నీటి పారుదలకు సమోదు చేయబడినవి. పెన్నా ప్రాజెక్టుక్రింద సమోదు చేయబడిన భూములన్నిటికీ సాగుకు లాయకీ చేసుకొనే నిమిత్తం భూమి తనఖా బ్యాంకువారు అప్పులుయిస్తూవున్నారు. అయితే నిమ్నజాతులకు భూములకేటాయింపు పథకం క్రింద పట్టా పొందిన నాబోటివారికి అప్పులుత్రవ్వించుకొనుట, ఇంజను ఏర్పాటు చేసుకొనుట, పండ్ల తోటలు పెంచుట మొదలకు బాటికి అప్పులు ఇవ్వకపోగా, భూమిని సాగుబడికి యోగ్యంగా చేసుకునే నిమిత్తము యిస్తూవున్న అప్పులుకూడా మాభూములకు ఇవ్వడానికి చట్టముక్రింద అనుమతి లేదని తెలియచేస్తూ వున్నారు.

కష్టములతో బ్రతుకుతున్న మాబోటి నిమ్నజాతులకు ఇలాంటి సహాయము కూడా అందకుండా పోవడము చాలా అన్యాయము. ఇతరులకు లభ్యమౌతున్న అప్పులు మాకు లభ్యముకావడము లేదంటే ప్రభుత్వము నిమ్నజాతుల అభివృద్ధిని కాంక్షించడములేదని భావించవలసివస్తున్నది.

ఆహార కొరత యేర్పడి, స్వయం సమృద్ధి సాధించాలంటున్న ఈ రోజులలో మాబోటి వారికి రుణ సౌకర్యంలేకుండా చేయడం న్యాయంకాదు.

కాబట్టి మా భూములకుకూడావ్యవసాయాభివృద్ధి నిమిత్తం అన్ని రుణాలు వర్తించేటట్టు ప్రభుత్వము చట్టమునసరించవలెనని కోరుతున్నాను.

పి. గురుమూర్తి,
హరిజన వర్కర్
చేరుళ్ళ, అనంతపురం
తాలూకా

ఏదులబాద్‌లో బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా

అయ్యా,

నగరానికి ఇరవైమైళ్ళ దూరంలో యున్న ఏదులబాద్ గ్రామము చుట్టుపట్ల ప్రాంతాలలోనూ గొట్టపుబావులకు తగినంత విద్యుచ్ఛక్తి సరఫరాకావడం లేనందున రైతులకు చాలా ఇబ్బంది కల్గుతున్నది.

ఇదివరకు కొన్ని మాసాల క్రితం సాయంసమయములందు కొన్ని గంటలపాటు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరాచేసేవారు. విద్యుచ్ఛక్తి సరఫరా సమయం చాలా తక్కువగాయున్నదని, పొలాలకు సరిపోవునంత నీరు అందడంలేదని అధికార్లతో మొరపెట్టుకొనగా కొన్ని వారాల క్రితం నుండి ఈ సమయాన్ని కూడా తగ్గించడమే గాక సమయంకూడామార్చిమధ్య రాత్రి 11,12 గంటల మధ్య విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు.

ఈమార్పులవల్ల ఏదులబాద్ మరియు పరిసర ప్రాంతాలలోపంటలు చెడిపోయే ప్రమాదంవుందని రైతులు తీవ్రంగా ఆందోళనపడుతున్నారు.

కనుక ఏదులబాద్ మండలి గొట్టపు బావులకు మధ్య రాత్రి 11.12గంటల మధ్య విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్న సమయమునుమార్చి పగలు లేక సాయంత్రముల మధ్య టైమ్‌ను నిర్ణయించి సరఫరా అగు కాలముకూడ పొడిగించగలరని ప్రార్థిస్తూన్నాము.

వెల్లంకి నర్సింహయ్యశోషి
పురోహిత్
ఏదులబాద్,

ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్ పోస్టులు

అయ్యా!

పబ్లిక్ డిపార్టుమెంటులో చూసినా, సర్వీసునుబట్టి ప్రమోషన్ అవకాశాలు కల్పించి వారిని ప్రోత్సహించడం జరుగుతూంది. కాని దురదృష్టవశాత్తు అధ్యాపక వర్గానికి మాత్రమే యిట్టి ప్రమోషన్స్ లేవు. అందులోను ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అసలే శూన్యం. ఉపాధ్యాయ వృత్తిని గురించి ఆకాశానికెత్తి పొగడుతున్నప్పటికీ ప్రభుత్వ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదు. ఉపాధ్యాయ ప్రతినిధులు ముఖ్యమంత్రితో 22-6-1964వ తేదీన జరిపిన ప్రత్యేక సమావేశంలో సుదీర్ఘ చర్చలలో ప్రభుత్వేతర పాఠశాలల్లో పని చేస్తున్నా అధ్యాపకులకు సైతం సెలక్షన్ గ్రేడుపోస్టులను యిచ్చుటకు అయన అంగీకరించడం జరిగింది. ఈసమావేశంలో ముఖ్యమంత్రితోపాటు విద్యాశాఖ డైరెక్టర్ విద్యాశాఖ కార్యదర్శి సూపా వాల్గొన్నారు. తొలి వరకూ సెకండరీ గ్రేడు, బి. యి డి. టీచర్లకు సెలక్షన్ గ్రేడు పోస్టులను ఏర్పాటు చేసి. ఆ తర్వాత మిగిలిన వారికి ఆ సౌకర్యము పొడిగించ వచ్చునన్న అభిప్రాయాన్ని కూడా ముఖ్యమంత్రి ఆ సమావేశంలో వెల్లడించారని తెలుస్తున్నది. ఇంత జరిగిన తర్వాత ఇప్పుడు ఈ కమిటీ పాత విద్యాసాగర్ కాలనీ రాష్ట్రాన్ని అమలు జరుపుటకు కాలహరణం చేయడమేగాక, చివరకు ఈ ప్రతిపాదనను చాల కుదించినట్లు వార్తలు వచ్చినవి.

యస్. యస్. యల్. సి పాసై, రెండు సంవత్సరాలు అదనంగా ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయుని వేతనము స్కేలు. యస్. యస్. యల్ సి పాసై పబ్లిక్ డిపార్టుమెంటులో సైనా లోయర్ డివిజన్ క్లర్కుగా ప్రవేశించిన వారికిలేదు స్కేలు రెండూ సమానం. రెండు సంవత్సరాలు అదనపు శిక్షణపొందే లాభం లేకుండా పోతున్నది. అంతేగాక, లోయర్ డివిజన్ గుమాస్తాగా పనిచేయువారు యు. డి. సి గా ప్రమోట్ అయి అదనపు వేతనము సంపాదించుకొనుటకు అవకాశాలున్నవి. అటు తర్వాత కూడ సీనియారిటీ ప్రకారం పై ఉద్యోగాలకు పోయే అవకాశాలు నిండుగా వున్నవి.

ఉపాధ్యాయ వృత్తిలో యిటువ

వాణిజ్యభూమి

బొంబాయిమార్కెట్ లోస్టిల్స్, టెక్స్‌టయిల్స్ షేర్లకు గిరాకీ

బొంబాయి, డిసెంబరు 17

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ వ్యాపారంలో కొన్ని ప్రముఖ కంపెనీల షేర్ల ధరలు మరింత పెరుగుదల చూపాయి. పెట్రోలు స్టాయిలో నే ప్రారంభమైన ఈక్వటి షేర్లు ధరలు మరింత పెరిగాయి,

స్టీల్స్‌లో ఇండియన్ ఐరన్స్ తాతా అర్డినరి షేర్లు ధరలు పెరుగుదల చూపాయి.

టెక్‌స్టయిల్స్‌లో సెంచరీ మిల్స్, స్టాండర్డ్ మిల్స్ షేర్ల ధరలు పెరుగుదల చూపాయి.

ముగింపు ధరలు (డిసెంబర్ 17)

స్టీల్స్:- తాతా అర్డినరి 135-50; ఇండియన్ ఐరన్ 22-64.

టెక్‌స్టయిల్స్:- బొంబాయి డైయింగ్ 51-00; సెంట్రల్ ఇండియా 41-50; సెంచరీ 478-00; ఇండియా యునైటెడ్ అర్డినరి 6-36; ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 00-56; కోహినూర్ 289-25; స్టాండర్డ్ 334-00; స్వదేశీ 182-00;

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 146-00 జేలాపూర్ 168-00; బొంబాయి బర్మా (పాతది) 39-40, బొంబాయి పెట్రోల్ 1-40; ఇండియా కాపర్ 2-62, సెమలర్ రేయాన్స్ 360-50; హిందుస్తాన్ మోటార్స్ 14-16; ప్రీమియర్ ఆటో మొబైల్స్ 74-50, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 212-50, సిండియా 11-84, తాతా కెమికల్ 17-40. తాతాలోకోమోటివ్ 198-50, వోల్టాస్ 184-00, ముకుంద్ ఐరన్ 13-00 ఖటావ్స్ 125-00, తాతా మిల్స్ 87-00, ఒరిస్సా సిమెంట్ 10-04, శివరాజ్‌పూర్ 17-20, తాతాఆయిల్స్ 44-00, హాల్‌చంద్‌నగర్ 145-00, విమ్‌కో 186-50.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబరు 17

రేపటి రోజున (18 వతేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపురేటు 10-15, తిరిగి కొనుగోలురేటు 10-00.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీ

హైదరాబాదు, డిసెంబరు 17

నేడుకూడా హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం ఏమీ జరుగక పోవడంతో ఈ వారమంతా స్టాక్ ఎక్స్ఛేంజీలో ధోరణి స్థిరంగా ఉండి ధరలన్నీ క్రితవారాంతపు ముగింపుధరల వద్దనే ఉన్నాయి.

ముగింపు ధరలు (డిసెంబరు 17)

అర్డినరి వాటాలజాబితా:-

టెక్‌స్టయిల్స్: అజమ్‌జాహి 44-00 డి.వి.ఆర్. 72-00, ఎమ్. ఎస్. కె. 1-37. సిర్‌సిల్క్ 4-87. ఉస్మాన్ షాహి 44-00. సూర్యలక్ష్మి 10-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, పెన్‌గన్ టెక్‌స్టయిల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్స్:-ఆంధ్రాఫౌండ్రి 10-00 ఆల్విన్ మెటల్స్ 10-25, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00. హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది 50-00, ఆలాయ్ ఫిన్ లిమిటెడ్ 48-50, సిర్పూర్ పేపర్ 11-00, నిజామ్ సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00. 4 3/4శాతం(1974) 88-00. 4 1/4 శాతం (1970) 88-50 (1972) 88-00. 4 శాతం (1967) 94-00. (1969) 94-00. 1971) 86-00. 5 1/4 శాతం (1976)93-00

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1-4 శాతం (1970) 92-00 4 3-4 శాతం (1975) 94-00. 5శాతం (1976) 93-00.

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్‌షేర్లు జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-75. నిజామ్‌సుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 62-76. వజీర్ సుల్తాన్ 7 శాతం 87-00. పన్నెమ్‌సిమెంట్స్ 9.3 శాతం 10-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5శాతం 100-0 పూర్ణలక్ష్మి 9.3 శాతం 10-00. పెద్‌గన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 10-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.3శాతం 10-0

సైకిళ్లు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 17

బి.సి.సి. విదర్భీ ఎమ్.సి. వీర్‌బార్ (మార్చి) ప్రారంభ ధర 899-50 కనిష ధర 897-75. ముగింపుధర 898-25.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాస్, డిసెంబర్ 16

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు కూడా మందకొడిగా జరిగి బేరాలు క్లియర్డ్ జాబితాలోని రెండు కంపెనీల వాటాలకే పరిమితమైనాయి.

ప్లాంటేషన్స్‌తో బ్లూ మౌంటెన్స్ వాటాలధర ఒక్కపైసా మాత్రం పెరిగింది.

టెక్‌స్టయిల్స్‌లో సౌత్ ఇండియా విస్కోజీ వాటాలధర 50 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు (డిసెంబరు 17)

వాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 8-59, బ్లూ మౌంటెన్స్ 2-11, కొచ్చిన్ మలబార్ 5-75. కజ్వాలిజేటెడ్ కాఫీ 26-50, టాన్టార్ లానీవ్యాలీ 3-10; పెరియకర మలై 3-45; లక్ష్మి 177-00; మదురై 33-25; సౌత్ ఇండియా వి 5 కోత్ 76-50, తిరువాన్కూరు రేయాన్స్ 12-10; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-20; అశోక్ లీల్యాండ్స్ 5-85; ధాల్మియా సిమెంట్ 12-00; ఇండియా సిమెంట్ 4-75; మెట్టూరు కెమికల్స్ 11-05.

నగదు జాబితా, సెక్యూరిటీలు:-

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1965) 98-00 (1966) 99-90; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 పావు శాతం (1970) 92-80, (1972) 88-50; 4 న్నరశాతం(1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 143-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-47.

మగర్సు:-ఆంధ్రా 10-70, కావేరి 86-00, ఇ.ఐ.డి. 26-65, కె. సి. డి. 21-50, మైసూర్ 16-25.

రబ్బర్:-టైలాస్ 4-43, మలంకరా 15-87, రాజగిరి 24-75, వైకుందం 34-20.

టి:-దేవపోలా 28-50, హైలెబారియా 13-12, హైల్యాండ్ 14-92, వాన్‌సుల్ 23-15, పార్క్ సైడ్ 28-72. సిరిమెడ్ 23-00, యునైటెడ్ నీలగిరి 18-87.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 16-90. రాజేంద్ర 11-75,

టెక్‌స్టయిల్స్:-బెంగుళూరువులెన్ 245-00, బకింగ్‌హామ్స్ 235-00, కోయంబత్తూరు కాటన్ 145-00; కోయంబత్తూరు పయోనీర్ 185-00; ధనలక్ష్మి 172-00; మెట్టూరు 188-00. ప్రీమియర్ 248-00;రాజలక్ష్మి 78-00 వాసంత 212-00; వేంకటేశ 184-00.

సిమెంట్స్:-ఒరిస్సా 10-80.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 3-98; తిరువాన్కూరు కెమికల్స్ 18-12.

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00; ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00.

మిశ్రమజాబితా:- బిన్ని 257-00; కార్బొరెండమ్ 174-00. మద్రాసు రబ్బర్ 6-20; ప్యారికెమికల్స్ 2-52; రాయలీ ఇండియా 111-00; టెక్స్‌టూల్స్ 95-00; యునైటెడ్ బ్రెవెరీస్ 18-12; వెస్టరన్ ఇండియా ప్లైవుడ్స్ 185-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 17

ఆముదాలు (ఏప్రిల్) ప్రారంభధర 103-75 గరిష్టధరధర 104-12. ముగింపు ధర 102-62.

వేరుసెనగ రెడీ 77-00, వేరుసెనగ నూనె రెడీ 33-25. అవిసెలు (ఏప్రిల్) 120-75

హైదరాబాద్, డిసెంబరు 17

ఆముదాలు 114-00 ఆముదం 24-75. వేరుసెనగ 130-00, వేరుసెనగ నూనె 33-00, వేరుసెనగకేకు 35-50.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన: 41255

100కిలో గ్రాముల తూకం

శుక్రవారం 17-12-1965

పసుపు	100-00	135-00
కందులు	82-00	86-00
ఎర్రకందులు చి	78-00	80-00
పెసలు	90-00	91-00
మినుములు	79-00	80-00
శనగలు	115-00	155-00
ఉలవలు	62-00	65-00
తెల్లజొన్న	43-00	55-00
మిర్చి	182-00	305-00
చింతపండు	150-00	265-00
ఉల్లిగడ్డ	28-00	32-00
గోధుమలు	132-00	140-00
ఎర్రగోధుమలు	115-00	120-00
మక్కగోధుమలు	115-00	120-00
కుసుమలు	102-00	106-00
మక్కలు	170-00	205-00

లేడీడాక్టర్ల కొరత ఉన్నట్టు ఆరోగ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 17 (యు.ఎన్.ఐ.)

"లూప్" ద్వారా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని దేశంలో విస్తృతం చేయడానికి చాలినంత మంది లేడీ డాక్టర్లు లేనందున సార్వత్రిక కావటం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టరు సుశీలా నయ్యర్ ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

అయినప్పటికి జనన సంఖ్య తగ్గిపోతున్నందున, కుటుంబ నియంత్రణకార్యక్రమం విజయవంతమవుతోందని చెప్పక తప్పదు. నిస్సందేహంగా "లూప్" నిరపాయకరమైనదని శ్రీమతి నయ్యర్ అన్నారు. 50 కేంద్రాలలో ప్రయోగాలు జరిపిన మీదటనే, ప్రభుత్వం "లూప్"ను ప్రవేశపెట్టింది.

కాన్పూరులో ప్రభుత్వరంగంలోఉన్న ఒక ఫ్యాక్టరీ రోజుకు 10 000 "లూప్" లను తయారుచేస్తోంది. అతి త్వరలోనే ఆ ఫ్యాక్టరీ రోజుకు 20,000 "లూప్" లను తయారు చేయగలదని శ్రీమతి నయ్యర్ అన్నారు. ఇంతవరకూ 3 లక్షల "లూప్"లు వినియోగ పడ్డాయనీ వచ్చే మార్చిలోగా 10 లక్షల "లూప్"లు వినియోగ పడగలవనీ శ్రీమతి నయ్యర్ చెప్పారు.

దుర్గాపూర్ ఉక్కుఫ్యాక్టరీ ఉత్పత్తి పెంచడానికి బ్రిటన్ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పిటిఐ)

నాల్గవపంచవర్ష ప్రణాళికాకాలంలో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తులను 1.6 మిల్లియన్లనుండి 3.4 మిల్లియన్ల టన్నులకు పెంచడానికి సంబంధించిన విస్తృతమైన ఒప్పంద మొకటి ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న బ్రిటిష్ బృందానికీ కేంద్ర ఉక్కు-ఇనుము మంత్రిత్వశాఖకూ మధ్య కుదిరిందని తెలియవచ్చింది.

ఈ బృందం వారు, ఉక్కు, ఇనుము శాఖ మంత్రితోనూ, అధికారులతోనూ చర్చలు జరిపారు.

ఈ బృందం ఈ విస్తరణకు కాగల ఖర్చుల అంచనాలు. ఇప్పుడు కుదిరిన ఒప్పందం కార్య రూపంలో పెట్టడానికి సంబంధించిన నివేదికను వచ్చే జనవరిలో భారత ప్రభుత్వానికి అందజేస్తుంది, ఆ తర్వాత ఈ విస్తరణ విషయమై సమగ్ర చర్చలు జరపడానికి ఒక బ్రిటిష్ బృందం భారతదేశానికి వస్తుంది. విస్తరణకు కావలసిన ఋణం బ్రిటన్ నుండి లభిస్తుంది.

పచ్చి ఎరువు తయారీకి నగర కార్పొరేషన్‌కు ప్రభుత్వ సహాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17

ప్రతిసంవత్సరం 5 లక్షలటన్నులపచ్చి ఎరువును తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ మున్సిపాలిటికి 150 ఎకరాల భూమిని కేటాయించినది.

పంచాయతీరాజ్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడీ విషయం పత్రికా ప్రతినిధులకు చెప్పారు. రసాయనిక ఎరువుల నరఫరాలోపం దృష్ట్యా పచ్చిఎరువు ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, ఎరువుల కొరత తీర్చడంలో ఇది తోడ్పడగలదని మంత్రి అన్నారు. కేంద్రప్రభుత్వం యీ పథకానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేసినది. వచ్చే మార్చి లోపుగా మున్సిపాలిటీ యీ సొమ్మును తీసుకొని యీ పథకాన్ని అమలు పరుస్తుంది.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఎన్. చెంచురామా నాయుడు, మైలార్‌దేవ్‌పల్లి రోడ్డుపైగల యీ స్థలాన్ని సందర్శించారు.

యిలాతివలకుచి	128-00	137-00
పెబస్తా	160-00	170-00
ఆముదాలు	105-00	110-00
ప్రత్తిగింజలు	68-00	71-00
పెద్దకందిపప్పు	115-00	119-00
చిన్నకందిపప్పు	108-00	109-00
మినప పప్పు	95-00	103-00
పెసరపప్పు	114-00	117-00
సరిపెసగపప్పు	110-00	122-00
ధనియాలు	160-00	210-00
చిఃయిలాతిశాయ	122-00	131-00
నూనె (10కిలోలు)		32-00

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 17-12-1965

వెండి రెడి	812-50
లవంగాలు	390-00
పుదీన	92-00
పాదరసం	9100
కర్పూరం	27-00
మిరియాలు	203-00
కొబ్బరి నూనె	63-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	77-00
నిజాం	78-00
కోరమాండల్ రెడి	80-00
అవిసె చిన్నవి	64-00
అవిసెనూనె రెడీ	39.00
ఆముదాలు (మద్రాసు)	51-00
ఆముదాలు పెద్దవి	50-00
వేరుసెనగ నూనె	33-25
అవిసె పెద్దవి రెడీ	64-75
ఆముదం (మొదటి)	24-50
ఆముదం (రెండవ)	21-25

గజదొంగల కాపలాకు ఘనమైన ఏర్పాట్లు

లండన్, డిసెంబర్ 17 (యు.ఎన్.ఐ-డి.పి.ఎ)

పేరుమోసిన ముగ్గురు బ్రిటిష్ గజదొంగలను నిర్బంధించిఉన్న డర్హామ్‌జైలువద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. డర్హామ్ ఇంగ్లాండ్ ఉత్తర ప్రాంతంలో ఉన్నది.

1963 వ సంవత్సరంలో విశేషసంచలనం కలిగించిన మెయిల్ ట్రెయిన్ చోరీతో ఈ ముగ్గురు నేరస్తులు వారి పేర్లు రాయ్‌జేమ్స్, థామస్ విన్సెంట్ గార్డిన్‌గూడీ.

జైదీలు తప్పించుకుపోకుండా చూడడానికై మరి తుపాకులు చేబూనిన సైనికులు జైలు కప్పుపై నిర్వరామ కాపలా కాస్తున్నారు. అంతేకాక, చాలా కాంతి వంతమైన సెర్చిలైట్‌ను అక్కడ ఏర్పాటుచేసారు.

జైలు ఆవరణచుట్టూ తీగెతో కంచెవేసారుకూడా. ఆ కంచె లోపల గజదొంగలు ముగ్గురూ ప్రతి నిత్యం వ్యాయామం చేస్తుంటారు.

మెయిల్ ట్రెయిన్‌లోనుండి 26 లక్షల స్టర్లింగ్స్ దొంగలించిన నేరంపై ఈ ముగ్గురు జైదీలు 30 సంవత్సరాల కారాగారవాస శిక్ష అనుభవిస్తున్నారు.

"ఇప్పట్లో చైనా దాడి జరిపే సూచన లేదు"

న్యూయార్క్ టైమ్స్ పత్రికా ప్రతినిధి ఇంటర్‌వ్యూలో ప్రధాని వివరణ

న్యూయార్క్, డిసెంబర్ 17 (రాయిటర్)

ఇండియాపై ఇప్పుడు దాడిజరిపే నిమిత్తం చైనా సేనలను కేంద్రీకరిస్తున్నదనడానికి ఆధారంలేదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రికనిచ్చినఇంటర్ వ్యూలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఆ ఇంటర్ వ్యూను "న్యూయార్క్‌టైమ్స్" పత్రిక నేడు ప్రచురించింది.

"మరి నాలుగైదు నెలలకు వాతావరణం మెరుగుపడిన తరువాత ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరు." అని కూడా ఆయన అన్నట్టు ఆ పత్రిక వ్రాసింది.

నిన్నైనికమండలంలోకూడా సేనలను ఉంచాలని చైనా ఆశిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో ఇండియాకుకల సత్సంబంధాలను చెడగొట్టడానికికూడా యత్నిస్తున్నది. సైనిక కూటములలో చేరరాదనే విధానాన్ని విడనాడరాదని నిర్ణయించుకొనడానికి ఇదికూడా ఒక కారణమని ఆయన అన్నారు.

ఇండియా శక్తివంతమైన దేశంగా రూపొందడమే ఆగ్నేయాసియాలో శాంతి సుస్థిరతకు మార్గమని తాను భావిస్తున్నట్టు ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పారు.

రేషనింగు అమలుపై మంత్రి ప్రకటనకు మక్దుం ఆశ్చర్యం

హైదరాబాద్, డిసెంబర్ 17 (ఎ. ఎన్. ఎస్)

పాతకార్డులపై చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెడుతున్నట్టు రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చేసిన ప్రకటనపట్ల సిటీకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మక్దుం మొహియుద్దీన్ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

నగరంలో జనాభా వివరాలను సేకరించలేదనీ, పెక్కుమంది పౌరులకు రేషన్ కార్డులులేవని చట్టబద్ధమైన రేషనింగు అమలుకు ఇప్పుడువున్న 600చౌకదుకాణాలుసరిపోవనీ ఆయన అన్నారు. రేషనింగు జయప్రదంగా అమలుజరగడానికి కావలసిన బియ్యం నిల్వలను సంపూర్ణంగా ప్రభుత్వం నిల్వచేయలేదని శ్రీ మక్దుంమొహియుద్దీన్ చెల్లడించారు.

జనాభా (లెక్కల) వివరాలను సేకరించవలసిందని, రేషన్ కార్డులపై ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, వంటనూనె మొదలైనవి సరఫరా అయ్యేటట్టు చూడవలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పెద్ద వారికి విడివిడిగా 12 ఔన్సులు కార్మికులకు విడివిడిగా 16 ఔన్సుల ఆహార ధాన్యాలు అందడానికి వీలు కల్పించ వలసిందని నగర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రభుత్వానికి సూచించారు. ఆహార ధాన్యాల సరఫరా ఏర్పాట్లు అస్వవ్యస్తంగా వుండరుండా వుండేందుకై శ్రద్ధవహించవలసిందని ఆయన రాష్ట్రంలోని ప్రజా స్వామ్య సంస్థలకు వ్యక్తులకు విజ్ఞప్తి చేసారు.

జనవరి 2న ముఖ్యమంత్రివద్దకుఎన్.జి.వొల రాయబారం

హైదరాబాద్, డిసెంబర్ 17 (ఎ. ఎన్. ఎస్)

ప్రభుత్వసిబ్బందికి రెండవసారి శాశ్వాలిక సహాయం మంజూరు చేయవలసిందని కోరడానికి రాష్ట్ర ఎన్. జి. వొల సంఘం తరఫున ఒకరాయబారవర్గం వచ్చే నెల 2న రాష్ట్రముఖ్యమంత్రిని కలుసుకొన నిశ్చయించింది. కొంత కాలం క్రితం ఎన్. జి. వొ.ల సంఘ రాయబార వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొనగా తర్వాత తన సహకలుసుకోవలసిందని ఆయన వారికి చెప్పినట్టు తెలుస్తున్నది.

రెండవసారి శాశ్వాలిక సహాయం మంజూరుచేసే విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రొవిడెంట్ ఫండ్ రేటు పెరుగుదల దృష్ట్యా ఉద్యోగులు చెల్లించవలసిన విరాళం. రిటైర్‌మెంట్ సమస్య మొదలైన అంశాలను పరిశీలించడానికై వచ్చే నెల 2వ రాష్ట్ర ఎన్. జి. వొ.ల సంఘ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

'యరనలీవ్'ను వినియోగించకుండా పనిచేయు ప్రభుత్వోద్యోగులకు ఆ సెలవు మేరకు ఆదనంగా వేతనాలు చెల్లించాలని పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారుచుపట్ల రాష్ట్ర ఎన్. జి. వొ. ల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు హర్షాన్ని ప్రకటించారు.

రివిస్యూ ఇనస్పెక్టర్ హోదాను పెంచాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించినందుకు శ్రీ ఎ. శ్రీరాములు సంతృప్తిని వెల్లడించారు.

సచివాలయాన్ని పునర్వ్యవస్థీకరించడంవల్ల ఆయాశాఖాధిపతులకు మంచి భవిష్యత్తు వుండేటట్టు కనపడుతున్నప్పటికి దీనిని ఏ విధంగా అమలు పర్చడం అన్నదే ప్రశ్నఅని ఆయన అన్నారు.

లాహోర్, జమ్మూ కాశ్మీర్ రంగాలలో పాకిస్తాన్ కాల్పుల కొనసాగింపు

న్యూఢిల్లీ డిసెంబరు 17 పిటిఐ

లాహోర్ రంగంలో, జమ్మూ కాశ్మీర్‌లో డిసెంబరు 14 15 తేదీలలో కూడా పాకిస్తానీలు కాల్పులు కొనసాగించారు.

లాహోర్ రంగంలో తమ స్థావరాల పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి భాసిన్, డోగ్రాయ్, బర్కీ, మమ్‌దోత్, ఖలాలాబాద్, ఫజిల్కా ప్రాంతాలలోగల భారత చౌకీలపై పాకిస్తానీలు తమ కాల్పులను కేంద్రీకరించారు, తొమ్మిది పర్యాయాలు కాల్పులు జరిపారు.

జమ్మూ కాశ్మీర్ రంగంలోని పూంచ్, కెరన్, గలూతీ, మెన్‌ధార్ ప్రాంతాలలో, నౌషెరాలోకూడా పాకిస్తానీ సైనికులు తమ కాల్పులు కొనసాగించారు.

మెన్‌ధార్‌లోని గలూతీప్రాంతంలో ఆర్గురు పాకిస్తానీ సైనికులు మన సరిహద్దు ప్రాంతంలోకి చొచ్చుకొని వచ్చారు. మన రక్షణ దళాలు ఎదురు దెబ్బ తీయగలమని హెచ్చరించడంతోటే ఉపసంహరించుకున్నారు.

డిసెంబరు 16న శాశ్వాలిక అఖ్నూర్ రంగాలలో రెండు పాకిస్తానీ సాబర్ జెట్ విమానాలు మన గగనసీమాతిక్రమణ చేసి మన స్థావరాలపైన విహరించాయి. ఈ అతిక్రమణలపై ఐక్యరాజ్య సమితి పరిశీలకులకు నిరసన తెలుపడం జరిగింది.

కలకత్తా:-తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం నేడు నాడియాజిల్లాలోని పీకార్‌పూర్‌పై కాల్పులు జరిపారని ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

కాల్పులు ఉదయం 6 నుండి గంట సేపు సాగాయి. మన రక్షణ దళాలకు ఎట్టి నష్టమూ వాటిల్లలేదు.

శబరగిరి ప్రాజెక్టు కార్మికులపై దమననీతి సాగుతున్నదని ఆరోపణ

ట్రివేంద్రమ్ డిసెంబర్ 17 (యు.ఎన్.ఐ)

శబరగిరిప్రాజెక్టు ప్రాంతంలో విద్యుచ్ఛక్తిబోర్డు, పోలీసులు, కంపెనీ కలసి హద్దు పద్దు లేనివిధంగా దమననీతి సాగిస్తున్నారని మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ అన్నారు.

ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి వచ్చిన శ్రీ గోవిందన్ నాయర్ నేడక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, కార్మికుల సమ్మె ఆగిపోయినప్పటికి, విద్యుచ్ఛక్తిబోర్డుకంపెనీ సహకారంతో పోలీసులు హింసాత్మక విధానాలను అనుసరిస్తున్న ఫలితంగా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.

లోనసు, జీతంపై సెలవు రిక్రెంచిమెంటు సౌకర్యాలు అనే కొర్కెలను పురస్కరించుకొని కార్మికులు ఈ నెల 6వ తేదీ ప్రారంభించిన సమ్మెను గత బుధవారం నాడు శాశ్వాలికంగా ఉపసంహరించుకొని, గురువారంనాడు డ్యూటీకి హాజరైనారు.

సమ్మె చట్ట విరుద్ధమన్న విషయాన్ని ఆయన ఖండిస్తూ, చాలా రోజులు ముందుగా సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినదని అన్నారు.

బొంబాయి కాంగ్రెస్ ప్రతినిధులకు మనూభాయి క్షమాపణ

బొంబాయి, డిసెంబర్ 17 (యు.ఎన్.ఐ)

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయి షా నిన్న కాంగ్రెస్ భవనంలో మహిళల సమావేశంలో ప్రసంగించజాలక పోయినందుకు బొంబాయిప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. ఎ. ఖేమ్‌జీకి స్వయంగా క్షమాపణ చెప్పుకొన్నారు.

తన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా అవరోధించిన పరిస్థితులను వివరిస్తూ, శ్రీ ఖేమ్‌జీకి, చివరి క్షణాల్లో సమావేశందద్దు కావడంవల్ల ఇబ్బందిపడ్డ మహిళలకు క్షమాపణలు చెప్పుకొంటూ శ్రీ మనూభాయి షా స్వయంగా లేఖను అందజేశారు.

ఆ సమావేశంలో తాను పాల్గొనవలసిన సమాచారం తాను బొంబాయి చేరుకొన్న తక్షణమే అందజేయడం జరిగిందని ఆయన శ్రీ ఖేమ్‌జీకి వివరించారు. తరువాత విచారించగా సమావేశం జరుగనున్న రోజు పగలు 2-30 గంటలవరకుగాని మహిళా విభాగానికి ఆసమాచారం అందలేదని తెలియవచ్చింది.

శ్రీ మనూభాయి షా క్షమాపణ చెప్పుకోనడంవల్ల ఈ దురదృష్టకరమైన వ్యవహారానికి ఇంతటితో స్వస్తిచెప్పాలని మహిళాసంస్థల ప్రతినిధులకు శ్రీ ఖేమ్‌జీ విజ్ఞప్తి చేశారు.

కామన్వెల్త్ ప్రధానుల సభకు శాస్త్రి హాజరు కాకపోయే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 పిటిఐ

రొడీషియా సమస్యపై చర్చించడానికి జనవరినెల మొదట్లో లాగోస్‌లో జరపాలని ప్రతిపాదించిన కామన్వెల్త్ ప్రభుత్వాధినేతల మహాసభకు తాను హాజరుకాలేనని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నైజీరియా ప్రధాని అబూబకర్ తఫావాబలేవాకు తెలియచేస్తున్నట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసినది.

కామన్వెల్త్ సమావేశం కూడా అదేరోజున జరుగనున్నందువల్ల నైజీరియా ప్రధాని ఆహ్వానాన్ని శ్రీశాస్త్రి అంగీకరించలేక పోతున్నారని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ప్రప్రథమ ఆయుర్వేద విశ్వవిద్యాలయం

జామ్‌నగర్‌లో స్థాపించుటకు గుజరాత్ అసెంబ్లీ ఆమోదం

అహ్మదాబాద్, డిసెంబర్ 17 పిటిఐ

జామ్‌నగర్‌లో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని సంస్థాపించుటకు ఉద్దేశించిన అధికారిక విల్లును నేడుగుజరాత్ అసెంబ్లీ ఆమోదించింది. దేశం మొత్తమీద ఇలాంటి విశ్వవిద్యాలయం ఇదొక్కటే అవుతుంది.

ముస్లిం ఉద్యోగులకు రంజాన్ సందర్భంగా ప్రత్యేక సౌకర్యాలు

హైదరాబాదు, డిసెంబర్ 17 (పిటిఐ)

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులు రంజాన్ మాసంలో ఉపవాస విరమణ చేయడానికి వీలుగా 1965 డిసెంబర్ 27వ తేదీ నుంచి 1966 జనవరి 23వ తేదీవరకు, మామూలు ఆఫీసు వేళలకు ముందుగా 4-30 గంటలకు వెళ్ళిపోతడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

పాకిస్తానీ గ్రామాన్ని వశపరుచుకున్న ముస్లిమ్ సైనికోద్యోగి

హైదరాబాదు మేజర్ జకీ వీరగాథ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

భారత-పాకిస్తాన్‌ల మధ్య యిటీవల జరిగిన సాయుధ పోరాటంలో ఒక పాకిస్తానీ గ్రామాన్ని వశపరచుకున్న ముస్లిమ్ సైనికోద్యోగి మేజర్ మహమ్మద్ అహమ్మద్ జకీ, ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలకు పరిగణనగా, ఆయనకు వీరచక్రం బహూకరించబడి ది.

ఆయన భారతసైన్యంలోని మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీకి చెందిన వారు. సెప్టెంబరు 20న మేజర్ జకీ నాయకత్వాన కొంత మంది భారత సైనికులు ఒక పాకిస్తానీ గ్రామానికి రక్షణగావున్న పాక్ సైనికుల మీదకు లంఘించి వారికి తీవ్ర నష్టం కలిగించారు. శత్రు సైనికులు చెల్లా చెదరై, మృతులైన వారి దేహాలనూ, ఆయుధాలను శకటాలను, మందుగుండు సామగ్రినీ వదిలిపెట్టి పలాయనంచిత్తగించారు.ఉభయపక్షాలమధ్య జరిగిన భీషణ పోరాటంలో మేజర్ జకీ ఒక్కరే ఆర్గురు శత్రుసైనికులను బలి పుచ్చుకున్నారు. ఆయన ముందుకుపురోగమిస్తుండగా శత్రుతుపాకీ కాల్పులఫలితంగా ఆయన ఎడమచేతికి దెబ్బలు తగిలాయి. ఆగ్రామం వశమయ్యే వరకూ వెనక్కు వ

టెక్స్‌టైల్ కార్మికుల ఆందోళనకు వామపక్షాల మద్దతు

బొంబాయి సభలో నంబూద్రిపాద్ ప్రకటన

బొంబాయి, డిసెంబరు 17 (పి టిఐ)

భారతదేశం పనాటికైనా చైనాతో గల (ప్రాచీన మైత్రి) సంబంధాలు పునరుద్ధరించుకోక తప్పదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ పక్కాడించారు.

ప్రధాని లాల్ బహదూరు శాస్త్రి కొద్ది వారాలలో, తాష్కెంటుకు బయలుదేరి వెడతున్నారు. పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌తో అక్కడ సమావేశమై పాకిస్తాన్‌తో ఇండియా సంబంధాలు పునరుద్ధరించుకోవాలని జపిస్తున్నారని, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, ఉత్తర బొంబాయిలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు. ఇండియా, పాకిస్తాన్‌తో మైత్రి సంబంధాలు నెలకొల్పుకోగలిగినట్లైతే, చైనాతోకూడా రాజీ కుదుర్చుకోవచ్చునని ఆయన అన్నారు.

దేశం యెదుర్కొంటున్న వివిధ ప్రధాన సమస్యలు, ప్రత్యేకంగా ఆహార ఉద్యోగ సంక్షేమ రంగాలలో ఉన్నన్ను మైన సమస్యలు సమీక్షిస్తూ కమ్యూనిస్టు నాయకుడు ఉపన్యసించారు. ఈ బహుళ సమస్యలలో ఏ ఒక్క సమస్యనైనను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేక పోయిందని ఆయన విమర్శించారు.

ఢిల్లీలో జరిగిన తొమ్మిది వామపక్ష పార్టీల సమావేశంలో పాల్గొని నన్ను తరువాత శ్రీ నంబూద్రిపాద్ మూడు రోజుల పర్యటనపై నిన్నటిరోజున నగరానికి వచ్చారు. భారతదేశం యెదుర్కొంటున్న వివిధ ఆర్థిక, రాజకీయ సమస్యలను ఢిల్లీ సమావేశంలో చర్చించారు.

రాష్ట్రంలో జవుళి కార్మికుల ఉద్యోగావకాశములు క్రమేపి క్షీణిస్తున్నందుకు నిరసనగా డిసెంబర్ 29వ తేదీన ఒకరోజు లాంఛనప్రాయమైన సమ్మెను జరుపాలని బొంబాయి జవుళి కార్మికులు

అమ్మకమునకు

రెడ్ హిల్స్ పార్కువద్దనున్న 621-బి నెంబరుఇల్లు అమ్మకానికిగలదు. అన్ని సదుపాయాలు వున్నాయి. ఇ స్థలంలో వేళలు 9 నుంచి 12 గంటల మధ్య వచ్చి అడగండి.

(ఆర్-3548)

కావలెను

10,000 నుంచి 20,000 వరకు చ.అ. వైశాల్యంగలిగి కప్పుతోవున్న గోడౌను లీజుకుగాని లేక అమ్మకానికిగాని కావలెను. వివరాలకు ఎ బి-4, శేఖర్ "ఆంధ్రభూమి" చిరునామాకు వ్రాయండి. (ఆర్. 3545)

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎట్టి లేలు త్రాగి జలుబును దగ్గును ఎదుర్కోండి



వాటర్‌బరీస్ కాంపౌండ్ దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్, బొంబాయి

క్రొత్త డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, డిసెంబర్ 17

దేశంలో గాజు, పింగాణీ పరిశ్రమల పై ఫిల్మ్స్ శాఖ క్రొత్తగాతీసిన డాక్యుమెంటరీ చిత్రం నేడు దేశవ్యాప్తంగా విడుదల అవనది. దేశంలో గాజు, పింగాణి, గాజు స్ఫటికలు తయారీకి సంబంధించిన పరిశ్రమలలో ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి ఈ చిత్రంలో వివరించారు. గాజు, పింగాణీ సామగ్రులు, దూరదర్శిని, సూక్ష్మదర్శినులలో ఉపయోగించే స్ఫటికపు గాజు పలకల ఎగుమతుల అభివృద్ధిని గురించి కూడా ఈ డాక్యుమెంటరీ చిత్రంలో వివరించడం జరిగింది.

నేడు దేశవ్యాప్తంగా విడుదలవన వార్తా చిత్రంలో నాగాలాండ్ ద్వితీయ వార్షికోత్సవం. అగ్రగామి ప్రాంతాలలో రాష్ట్రపతి పర్యటనల శాలూకు దృశ్యాలకు ప్రాధాన్యం కల్పించారు. యూరి-పూంఛ్ రహదారికి ప్రారంభోత్సవం, బొంబాయిలో సంయుక్త అరబ్ రిపబ్లిక్ నుంచి వచ్చిన చలన చిత్రాల ప్రదర్శనల శాలూకు దృశ్యాలుకూడా ఈ వార్తా చిత్రంలో చేర్చారు.

ఎస్. ఎస్. యు. వారి "అండర్ సెక్రటరీ"

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

బొంబాయి నేషనల్ స్టేజి యూనిట్ నాటకం జట్టువారు, ఈ నెల 28వ తేదీన బొలారమ్ ఇ. ఎం. ఇ. ఓపన్ ఎయిర్ థియేటర్‌లో, బహుజనాదరణకు పాత్రయైన వారి హిందీనాటకం "అండర్ సెక్రటరీని" సైనికుల సహాయార్థం ప్రదర్శిస్తారు.

ఈ నెల 21వ తేదీన వారు రవీంద్ర భారతిలో తమనాటకాన్ని ప్రదర్శిస్తారు. 22వ తేదీన వారు వెస్ట్ పి ప్రదర్శనను కూడా నగరంలో ప్రదర్శిస్తారు.

విజయవాడలో శ్రీరాముల పర్యంతి

విజయవాడ, డిసెంబర్ 17

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు ఈ నెల 15వ తేదీన సమావేశమైనప్పుడు అమరజీవి పొట్టిశ్రీరాములు 13వ వర్ధంతి సందర్భంగా 3 నిమిషాలు మౌనం అవలంబించి శ్రద్ధాంజలి సమర్పించారు.

పారిశ్రామికోత్పత్తుల తగ్గుదలపై పాక్ పత్రికల ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

గత సెప్టెంబరులో భారత-పాకిస్తాన్ దేశాల మధ్య వాణిజ్యం నిలిపివేయబడిన ఫలితంగా తూర్పు పాకిస్తాన్‌లో బొగ్గుకు తీవ్రమైన కొరత ఏర్పడింది. ఇటుకలు, సిమెంట్ ధర మూడింట 20 వంతులు పెరిగింది. కొన్ని చోట్ల ఇటుక వాములు మూతపడ్డాయి. బొగ్గుకొరత మూలంగా చిటగాంగ్ ప్రాంతంలోఇటుక వాములు అనేకం మూలపడే ప్రమాదం ఉన్నదనీ, ఇందుమూలంగా అనేక మంది కార్మికులు నిరుద్యోగులు కాగలరనీ, చిటగాంగ్ వాణిజ్య, పారిశ్రామిక వ్యవహారాల మండలి అధ్యక్షుడు శ్రీఅబ్దుల్ ఖైర్ నిర్దీకి పాక్ అధికారులకు తంతి ద్వారా తెలియ చెయ్యడం జరిగింది, ఇంతేకాకుండా ఈ ప్రాంతంలో నిర్మాణ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయే ప్రమాదం కూడా కన్పిస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో బొగ్గుకు తీవ్రమైన కొరత ఏర్పడినందుకు పాక్ పత్రికలు ఆందోళన వెలిబుచ్చాయి. "ఇత్తెహాద్"అనే బెంగాలీ దినపత్రిక సంపాదకీయంలో భారత దేశంనుంచి బొగ్గు దిగుమతి చేసుకోవడం మానుకొన్న తర్వాత మరో దేశంనుంచి చాలినంత బొగ్గు తెప్పించడానికి ప్రభుత్వం ఇంత వరకు సరియైన ఏర్పాట్లు చెయ్యలేదనీ, ప్రస్తుతం ఉన్న నిలువలు మరికొద్దికాలం పాటు సరిపోయ్యే అవకాశం ఉన్నా ఆ తర్వాత పరిస్థితి ఆధ్వాన్నం కాగల ప్రమాదం కన్పిస్తున్నదనీ బొగ్గుకు బదులుగా మరేమి వాడాలో ఇంతవరకు తేలలేదనీ, ఇందువల్ల పరిశ్రమలు దెబ్బతినగలవనీ హెచ్చరించింది.

16000 టన్నుల బొగ్గు నింపుకొని చైనానుంచి రెండు పెద్ద నౌకలు చిటగాంగ్ చేసుకొన్నాయని పాక్ పత్రికలు ఒక వార్త ప్రచురించాయి. చైనానుంచి దిగుమతి చేసుకొన్న బొగ్గు ధర భారత దేశం నుంచి వచ్చే బొగ్గురధ కంటె ఎన్నో రెట్లు ఎక్కువగా ఉన్నదనీ, చైనా నుంచి పాకిస్తాన్‌కు బొగ్గు చేర వెయ్యడానికి నాలుగు నెలలు పట్టిందని ఇందువల్ల పరిస్థితి ఆశాజనకంగా లేదనీ పాక్ పత్రికలు విమర్శించాయి. ఇత్తెహాద్ అనే మరో పత్రిక బొగ్గు అధిక ధరలను గురించి ప్రస్తావిస్తూ తక్కువ ధరకు బొగ్గు దిగుమతి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ, ఈ విషయం ఇంకా ఎక్కువ జాగ్రత్తగా పరిశీలించాలనీ వ్రాసింది.

కేంద్రమంత్రి నివాసం వద్దకు వైమానిక సంస్థ సిబ్బంది ఊరేగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యుఎన్ఐ)

ఎయిర్ కార్పొరేషన్‌కు చెందిన వందలాది ఉద్యోగులు నేడు రవాణా, పౌర విమానయానశాఖల మంత్రి శ్రీ రాజ్ బహాదుర్ నివాస గృహానికి ఊరేగింపుగా వెళ్ళారు. నిన్న ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ తన గుడిసెను పీకివేయడంచూసి మరణించాడంటున్న వీర్ బహాదుర్ అనే ఎయిర్ కార్పొరేషన్ కార్మికుడి కాపలాదారుని శవాన్ని వీరు ఊరేగిస్తూ తెచ్చారు.

తమ గృహావసతి సమస్య ఎంతటి తీవ్రరూపం దాల్చిందో గ్రహించాలని ఈ ఉద్యోగులు మంత్రిని కోరారు. తమ గుడిసెలనుపీకి పారవేయడంలో మునిసిపల్ కార్పొరేషన్ అవలంభిస్తున్న వైఖరిపట్ల వీరు నిరసనకూడా తెలియజేశారు.

ఇక్కడి సఫదర్‌జంగ్ విమానాశ్రయానికి సమీపంలోనున్న చాలా గుడిసెల్లో వీర్ బహాదురు గుడిసె ఒకటి. అతని గుడిసె పీకేసిన కొద్దికాలానికే అతడు మరణించాడు.

రవాణామంత్రి లేకపోవడంవల్ల, ఈ ఉద్యోగుల ప్రతినిధివర్గం తరువాత ప్రధాన మంత్రిని కలుసుకొన్నది. వారి సమస్యను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని ప్రధాని హామీ ఇచ్చారని తెలియవచ్చింది.

వీర్ బహాదుర్ తన కళ్ళముందే తన గుడిసె నిర్మూలం కావడం చూడలేక మరణించాడని ఈ ఉద్యోగులు చెబుతున్నారు. అతడు రద్దుపోటుతో బాధపడుతూండడంవల్ల అతని చావు సహజమైనదేనని పోలీసులు అంటున్నారు.

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ 30న వాషింగ్టన్ ప్రయాణం

వాషింగ్టన్, డిసెంబర్ 17 (ఎ.పి.)

ప్రెసిడెంట్ జాన్సన్‌తో చర్చలు జరపడానికై పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డాక్టర్ లుడ్విగ్ ఎర్హార్డ్ ఈనెల 30 న ఇక్కడికి వస్తున్నట్టు వైట్ హౌస్‌నుండి నిన్న ఒకప్రకటన వెలువడింది.

ఈ నెల 30, 31 తేదీలలో డాక్టర్ ఎర్హార్డ్ ప్రెసిడెంట్ జాన్సన్‌తో సంప్రదింపులు జరుపుతారని వైట్ హౌస్ ప్రకటన వెలిపింది.

వెచ్చదనం హెచ్చుతున్న వాతావరణం

మాస్కో, డిసెంబర్ 17 (టాస్)

యూ ఎస్ ఎస్ ఆర్. ఉత్తర అమెరికా ప్రాంతాల్లో వాతావరణపు వెచ్చదనం హెచ్చుతున్నదనీ, ఇందుకు కారణం మనం నివసిస్తున్న "గ్లేసియేషన్ కాలం" అంతమవుతూ ఉండడమేనని సోవియట్ విజ్ఞాన శాస్త్ర వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. సువిశాలమైన ప్రాంతాలపైన తన ప్రభావాన్ని కలుగజేస్తూ వుండిన ఆర్కిటిక్ మహా సముద్రపు మంచు అంతరించి పోతువున్నది.

హార్టికల్చరిస్టు కావలెను

మా ఫార్మర్లు ఉపయోగంలోని తోటల పెంపకం, సంరక్షణ విధులు నిర్వర్తించటానికి హార్టికల్చరిస్టు కావలెను. ఉద్యోగము కోరు అభ్యర్థులు హార్టికల్చరిస్టు హోదాలో కనీసం అయిదేళ్ళ అనుభవం కలిగి ఉండవలెను.

వేతనం విద్యా యోగ్యత, అనుభవాన్ని బట్టి నిర్ణయింపబడును.

10రోజులలో దిగువవారికి దరఖాస్తులుపంపుకొనవలెను.

ఉషా రెఫ్రిజిరేషన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.,
పోస్టుబాక్స్ నెం. 132. సి.ఓ బాలానగర్ పోస్టాఫీస్
హైదరాబాద్ — 37

(A.A.)

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి

5వ రాఫిల్ 1965

26-12-1965వ "ద్ర"

నిజాం కాలేజి పెవిలియన్‌లో
హైదరాబాద్

మీ టిక్కెట్లను భద్రంగా వుంచుకోండి

బహుమతులు

1వ బహుమతి: రు.20,000 2వ బహుమతి రు.10,000

ఇంకా

మొత్తం రు. 32,000 విలువగల 146 ఇతర బహుమతులు

(Vistas)

చైనా దురాక్రమణను ఎదుర్కోవడానికి పసిఫిక్ దేశాల వ్యవస్థ

ఆచార్య రంగా సూచన

కౌలాలంపూర్, డిసెంబర్ 17 (ఎ.ఎఫ్.పి.)

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికిగాను పసిఫిక్ ప్రాంత దేశాలన్నీ సంఘటితమై ఒక కూటమిగా ఏర్పడాలని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా నేడు ఇక్కడ సూచించారు.

మూడు రోజుల పర్యటన కార్యక్రమంపై ఆచార్య రంగా ఇక్కడికి వచ్చారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిఘటిస్తున్న మలేషియా చొరవ తీసుకుని ఇందుకు పూనుకోవాలని కూడా ఆచార్య రంగా సూచించారు.

ఇప్పుడున్న కూటాలవలె కాకుండా కొత్తగా ఏర్పాటు చేసుకునే వ్యవస్థ నియమ నిబంధనలు సులభతరంగా ఉండాలని ఆచార్య రంగా సూచించారు.

సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాద్, డిసెంబర్ 17 (ఎ.యస్.యస్)

సింగరేణి బొగ్గుగనులలోగత నెలలో ఉత్పత్తిచేసిన బొగ్గు 8 36,446 టన్నులు ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో మొత్తం ఉత్పత్తి 8 84 130 టన్నులు. 1964వ సంవత్సరం నవంబర్ నెలలో ఉత్పత్తి 2,79,151 టన్నులు.

ఎరువుల పంపిణీకి హైదరాబాద్ జిల్లా పరిషత్తు చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

నగరంలో ఎరువుల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, నత్రజని ఎరువులను సమృద్ధిగా సరఫరా చేయడానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా పరిషత్తు ఒక పథకాన్ని రూపొందించనది.

ఇటీవల జరిగిన జిల్లాపరిషత్తు సమావేశంలో వ్యవసాయోత్పత్తికి సంబంధించిన విషయాలను ముఖ్యంగా విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలు,వచ్చిఎరువులు, రసాయనిక ఎరువుల పంపిణీ విషయాలను సమీక్షించారు.

హైదరాబాదు జిల్లాలో విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలు మూడు ఉన్నాయి. ఇవి జీడిమట్ల, శాంతూరు, నిజాంపేట్ లలో ఉన్నాయి.

వ్యవసాయోత్పత్తిలో ఎరువుల ప్రాముఖ్యాన్ని వ్యవసాయదారులకు వివరించడానికిగాను పాలాలలో 'ఎరువుల ఉపయోగం' ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. వచ్చి ఎరువుల ప్రాముఖ్యాన్ని గుర్తించిన ఫలితంగా, వచ్చి ఎరువులను సరఫరా చేయడానికి జిల్లా పరిషత్తు ఏర్పాట్లు చేసినది.

ఖాదీ,గ్రామపరిశ్రమలకు దీర్ఘకాల ప్రణాళిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నివాసగృహంలో నిన్న జరిగిన ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ సమావేశంలో విశేంద్రీకృత ఖాదీ పరిశ్రమాభివృద్ధికి కనీసం పది సంవత్సరాల దీర్ఘకాల ప్రణాళిక రూపొందించడం అవసరం అన్న అభిప్రాయం వ్యక్తమయింది.

గ్రామీణ పారిశ్రామిక రంగానికి రక్షణ కల్పించడానికీ, కొన్ని ప్రత్యేక కేటాయింపులు చేయడానికి అనుగుణమైన పద్ధతిలో ప్రభుత్వం సొమ్ము లభించడానికి వీలుగా విధానాలు రూపొందించాలని కూడా ఈ సమావేశం అభిప్రాయపడింది.

ప్రణాళికా సంఘం, ఖాదీ కమిషన్‌తో సంప్రదించినమీదట ఈ పరిశ్రమల అభివృద్ధికి తీసుకోదగిన చర్యల వివరాలను రూపొందించడానికి ఈ సమావేశం అంగీకరించింది.

ఈ సమావేశంలో ఆర్థిక, కార్మిక, సాంఘిక భద్రత, ఆహార వ్యవసాయ, ప్లానింగ్ శాఖల మంత్రులు వాల్గొన్నారు. ఖాదీ కమిషన్ అధ్యక్షుడు శ్రీ యు.ఎస్. ఛేబర్ అధ్యక్షత వహించారు.

తరువాత, 1965 సమూనా అంబర్ చరఖాను ప్రధానీ చూశారు.

జాతీయ రక్షణనిధికి ఉన్ని పారిశ్రామిక సంఘాల విరాళాలు

హైదరాబాద్, డిసెంబర్ 17

హైదరాబాద్ ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. నరసప్ప ఇటీవల దిగువ గ్రామాలను సందర్శించి అక్కడి ఉన్ని పారిశ్రామిక సంఘాలచేత దిగువవిధంగాజాతీయ రక్షణనిధికి విరాళాలు ఇప్పించారు:

ఏదుట్ల సహకార సంఘం (216 తెలకపల్లి (216) వెన్నచర్ల (116) మాడుగుల (216), లంకాల (216) కోసిగి (116), యెర్రిగుడి (116) గుండ్రంపల్లి (216), పోరంపల్లి (116) వికారాబాద్ (216), ఎర్రగుంటపల్లి (216), బిజునాపల్లి (116), రేమద్దాల (116), పాద్‌నగర్ (216), కొండురు (116), రఘుపతిపేట (216), కమాన్ పల్లి (136), చేవెళ్ళ (216), పాశాద్ (216), రాజాపురం (216), దోమూరు (116), పూటూరు (216).

విజయవాడ రౌడీలకు జైలు శిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, డిసెంబర్ 17

ఇటీవల, పట్టణంలో, అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ నరసింహులు, ఇన్స్పెక్టర్ శ్రీ సింగారవేలు సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీ ఎం. జె. మోహనరావు, శ్రీ విజయసింగ్, శ్రీ వి. వి. క్రిష్ణారావు, జూద గృహాలపై దాడి చేసి 11 మంది రౌడీలమీద, 5 మంది మీద జూదపు నేరానికి కేసులు చేసిన కేసులను సెకండ్ క్లాస్ జెంటి కోర్టు విచారించి ఒక్కొక్కరికి 2 నుంచి 4 వారాల వరకు జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 20 మందికి జుర్మానాలు విధించారు.

రాయదుర్గంలో ప్రభుత ఉద్యోగస్తుల కాలనీకి కలెక్టర్ శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

రాయదుర్గం, డిసెంబర్ 17

అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. రావు ఇక్కడ ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగుల గృహ నిర్మాణ పథకంలో క్రిష్ణనగర్ కాలనీకి ఇటీవల శంకుస్థాపన చేసారు. సభకు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ నాగభూషణం అధ్యక్షత వహించారు. కాలనీ స్థాపనకు అంతకుముందు శ్రీరంగా కృషి చేసిన శ్రీ ఎ. ఎస్. క్రిష్ణన్‌ను కాలనీ కార్యదర్శి శ్రీ బసవనగౌడ్ అభినందించారు. శ్రీ మహమద్ వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

ఆకాశవాణి — ఆదివారం 19-12-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం: 7-30 అమరవాణి (విజయవాడ నుండి రిలే) 7-45 ఎస్.వి. పాటన్‌కర్: వయొలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 మరాఠీ శ్రోతలకు 9-00 బర్పోంకేలియే 9-30 కన్నడ శ్రోతలకు10-00 హిందీలో కదంబ కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక్ సంగీత్: 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 పాజపాస్ నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా: 4-30 హైదరాబాద్ బి వరకు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష. 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 విస్తరిస్తున్న రవాణా సౌకర్యాలు 7-55 విరామ సంగీతం 8-15 ఈ మాసపుపాట 8-20 నగరవాణి 8-45 పరిచయపత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి వరకు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 నేటి భావన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

265.5 మీ 1130 కిలోసై

విశాఖపట్నం

322.6 మీ (980 కిలోసై)

సా: 5-30 నుండి రా: 9-30 వరకు

89.42 మీ 3355 కిలోసై (హైదరాబాదు మాత్రమే)

ఉ 6-30 హైదరాబాదు ఎ వరకు 45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

3-00 హైదరాబాదు ఎ వరకు 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 10-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాదు మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరకు 2-10 వాద్య సంగీతం 2-20 హైదరాబాద్ ఎ వరకు 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 4-30 సంగీత్ సమ్మేళన్ 6-00 హైదరాబాదు ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 8-30 చిత్రసీమ 8-45 హైదరాబాద్ ఎ వరకు 9-30 ప్రకటింపబడును 10-30 హైదరాబాదు ఎ వరకు 10-35 నేటి భావన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, సుప్రభాతం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి 7-30 అమరవాణి 7-45 సుబద్ధ సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 10-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 విజయమూరి లక్ష్మి 1-00 రంగవల్లి (హైదరాబాదు నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-00 పాజపాస్ నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా: 4-30 సంగీత సమ్మేళన్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరకు 7-30 సరసవినోదిని సమస్యాపూరణం 7-45 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం 8-00 వాద్య బృందం 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 సంగీతకచేరి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gena Sastry.

ఆలోచించి ఆడండి జాగ్రత్తగా !



ఎల్.ఐ.సి-
అన్ని రకాల
భీమాకు